TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు   తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 109 | గురువారం 12-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

## ఏపీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం..

# కలెక్టర్ల సదస్సులో పవన్

- మీరు మోనంగా ఉండటం వల్లే రూ10 లక్షల కోట్ల అప్పు
- కనీసం జీతాలు కూడా కూడా ఇవ్వలేని దుస్థితి
- గత ప్రభుత్వంలో మీరు చేసిన తప్పులు సరిదిద్దండి
- ఏపిని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించండి
- చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేద్దాం
- అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం.



**అమరావతి:** మీ పని మీరు చేస్తే చాలు.. మిగిలింది ప్రభుత్వం చూసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఏపీ సచివాలయంలో నేడు జరిగిన జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పలు కీలక కామెంట్స్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు చేసిన పవన్, అలాగే ఐఏఎస్, ఐపీఎస్ ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆయన రాష్ట్రానికి గూగుల్ తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనీయమని, సీఎం చంద్రబాబు నాయకత్వపు లక్షణాలకు ఇది నిదర్శనమని ప్రశంసించారు. అలాగే సీఎం చంద్రబాబు గొప్ప విజన్ తో పాలన సాగిస్తుంటే, అధికారులు కూడా అందుకు తగ్గట్లుగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు మూలాలను కదిలించే స్థాయికి వెళ్లిపోయాయని, వీటిని సరిదిద్దడానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి విభేదాలను పక్కన పెట్టాలని సూచించారు. తాము కూడా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ప్రజలకు ఇబ్బందులని తొలగించాలని కూటమి కట్టామని గుర్తు చేశారు. తాను రివ్యూస్ చేస్తున్నప్పుడు గతంలో చాలా ఆర్థిక అక్రమాలు రూల్ బుక్ పాటించకుండా చేసినవి దృష్టికి వచ్చాయని అన్నారు పవన్ కళ్యాణ్. ప్రజలను గత ప్రభుత్వం చాలా ఇబ్బందులు పెట్టిందని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సినిమా టిక్కెట్లు అమ్మించడం, ఇసుక దోపిడి, ఇంకా అనేక అక్రమాలు కూడా అధికారుల ద్వారా సాగించిందని తెలిపారు. తాము అధికారంలో లేనప్పుడు సామన్యుడిలా బయట నుండి చూసినప్పుడు ఆశ్చర్యం అనిపించేదని, ఇంత మంది ఐఏఎస్ అధికారులు, సీనియర్ బ్యూరోక్రాట్స్ ఉన్నా

మిగతా 2లో



## ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో

# కక్ష సాధింపు

- దుర్వినియోగమవుతుందన్న సుప్రీం కోర్టు దుర్వినియోగం చేస్తున్నారు
- అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- భర్త, అతని కుటుంబంపై కక్ష సాధింపు చర్యలు
- తప్పుడు కేసులు పెడుతున్నారని ధర్మాసనం ఆగ్రహం
- ఓ కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టిన సుప్రీం

**న్యూఢిల్లీ:** అత్తవారింట్లో భర్త, అతని కుటుంబ సభ్యుల వేధింపుల నుంచి మహిళలకు రక్షణ కల్పించడం కోసం ఉద్దేశించిన చట్టాన్ని దుర్వినియోగపరుస్తున్నారని సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. భర్తపై, అతని కుటుంబంపై వ్యక్తిగత కక్ష సాధించడం కోసం 498 ఏ సెక్షన్ కింద తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడింది. పోలీసులు, యంత్రాంగం ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, వ్యక్తిగత కక్ష సాధింపులకు అవకాశం ఇవ్వకూడదని పేర్కొంది. ఈమేరకు తెలంగాణకు సంబంధించిన ఓ కేసు విచారణలో భారత అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

**తెలంగాణ హైకోర్టును తప్పుపట్టిన సుప్రీం ధర్మాసనం..**

వివాహాన్ని రద్దు చేయాలని తాను కోర్టుకెక్కితే భార్య తనపై వేధింపుల కేసు పెట్టిందని, తప్పుడు ఉద్దేశంతో

మిగతా 2లో

## అదే మనకు

# శ్రీరామ రక్ష

## - సీఎం చంద్రబాబు

- జిల్లా కలెక్టర్లతో ఏపీ ప్రభుత్వ సమావేశం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలెక్టర్లకు దిశానిర్దేశం
- హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలన్న చంద్రబాబు




**అమరావతి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్లు, కార్యదర్శులు, మీడియా ప్రతినిధులకు నమస్కారాలు అంటూ ప్రసంగం ప్రారంభించారు.ప్రభుత్వ విజన్ ను ఎప్పటికప్పుడు తెలియజేయడం, ఇప్పటివరకు చేసిన పనులను సమీక్షించుకోవడానికి ఈ కలెక్టర్ల సమావేశాలు ఉపయోగపడుతుంటాయని వెల్లడించారు. "పెద్దగా సమస్యలు లేని రాష్ట్రంలో పాలన ఏమంత కష్టంగా ఉండదు. కానీ, రాష్ట్రంలో ఒక విధ్వంసం జరిగిన తర్వాత, దాన్ని పునర్ నిర్మాణం చేసేటప్పుడు అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఈ దిశగా రెండోసారి కలెక్టర్లతో సమావేశమై సమీక్షించుకుంటున్నాం. పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు... ఇటీవల ఎన్నికలకు ముందు మేం అందరం ఒక్కొక్కరం ఒక్కో అనుభవాన్ని

మిగతా 2లో



# జైపూర్‌లో రేవంత్ రెడ్డి బంధువుల వేడుకలో పాల్గొననున్న సీఎం

- ఎయిర్ పోర్టులో అక్కడి కాంగ్రెస్ నేతల స్వాగతం
- రేపు ఢిల్లీకి.. అక్కడే రెండు రోజులు పాటు

**జైపూర్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బంధువుల వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు బుధవారం రాజస్థాన్ లోని జైపూర్ వెళ్లారు.. బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి విమానంలో తన కుటుంబంతో అక్కడికి చేరుకున్నారు.. ఎయిర్ పోర్ట్ లో రాజస్థాన్ పీసీసీ అధ్యక్షుడు గోవింద్ సింగ్, సీఎల్పీ నేత తికారాం జల్లి, ఎమ్మెల్యే అమిత్ చరణ్, తదితరులు రేవంత్ కు స్వాగతం పలికారు.. నేడు , రేపు జైపూర్ లోనే ఉండనున్నారు..

**12, 13 తేదీలలో హస్తినలో..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైపూర్ నుంచి రేపు రాత్రి ఢిల్లీకి వెళ్లనున్నారు.. ఆయన 12, 13 తేదీల్లో ఢిల్లీ పెద్దలను కలవనున్నారు. రెండ్రోజులపాటు దేశ రాజధానిలో పర్యటించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అనుమతులపై కేంద్ర మంత్రులకు వినతులు ఇవ్వనున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ, క్యాబినెట్ విస్తరణ తదితర అంశాలపై కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారు.

# ఆర్బీఐకి కొత్త గవర్నర్.. బాధ్యతలు స్వీకరించిన సంజయ్ మల్హోత్రా

- కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శగా ఉన్న మల్హోత్రా
- తదుపరి గవర్నర్‌గా నియమించిన మోదీ సర్కారు
- నిన్న పదవీ విరమణ చేసిన శక్తికాంత దాస్



**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్బీఐ 26వ గవర్నర్‌గా ఆయన ఇవ్వాళ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి దాకా గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగిసింది.

ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిన్న శక్తికాంత దాస్ పదవీ విమరణ చేయడంతో.. ఆర్బీఐ తదుపరి గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా ఇవాళ బాధ్యతలు స్వీకరించారు. నేటి నుంచి మూడేండ్లపాటు ఆయన ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు.

**పలు శాఖల్లో ఉన్నతాధికారిగా..**

కాగా, ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు. 33ఏండ్ల తన కెరియర్‌లో ఎన్నో ప్రభుత్వ రంగ శాఖల్లో మరెన్నో బాధ్యతల్ని

మిగతా 2లో



# విశాఖలో గూగుల్ కార్యాలయం..

- గూగుల్‌తో ఎంవోయు కుదుర్చుకున్న ప్రభుత్వం
- చంద్రబాబు, నారా లోకేష్ సమక్షంలో సంతకాలు
- గూగుల్ విశాఖకు రావడం గేమ్ ఛేంజర్ అన్న సిఎం
- పెద్ద ప్రాజెక్ట్ తెచ్చిన చంద్రబాబును అభినందించిన పవన్

**అమరావతి:** ప్రతి సంక్షోభంలో అవకాశాలు ఉంటాయని, సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవడమే నాయకత్వమని, ప్రజా చైతన్యమే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష అని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విశాఖలో గూగుల్ సంస్థ తన కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్య మంత్రి నివాసంలో జరిగిన ఒక కార్యక్రమంలో చంద్రబాబు, నారా లోకేష్‌ల సమక్షంలో ఆ కంపెనీ ప్రతినిధులు నేడు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయత్నాలు చేసిన వెంటనే

మిగతా 2లో

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది



- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

- గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని వెల్లడి
- చంద్రబాబు దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందని వ్యాఖ్య
- విమానాశ్రయం అంటే రవాణా సౌకర్యమే కాదు... ఉపాధి మార్గం కూడా అన్న కేంద్రమంత్రి

# కాంగ్రెస్‌తో పొత్తు ప్రసక్తే లేదు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ శాసనసభ ఎన్నికల కోసం కాంగ్రెస్‌తో పొత్తు కుదుర్చుకునే అవకాశంలేనే లేదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అర్వింద్ కేజ్రీవాల్ బుధవారం మరొకసారి స్పష్టం చేశారు. రెండు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాయనే వార్తల నేపథ్యంలో కేజ్రీవాల్ ఆ వివరణ ఇచ్చారు. ఆప్ సొంత బలంపైనే ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కేజ్రీవాల్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'కాంగ్రెస్‌తో ఎటువంటి పొత్తూ కుదుర్చుకునే

మిగతా 2లో

# కేటీఆర్ వ్యాఖ్యలతోనే బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది: మంత్రి శ్రీధర్ బాబు



- ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందని ఆగ్రహం
- కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని ఎద్దేవా
- అందుకే అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని చురక

# చంద్రబాబు కాబట్టి సరిపోయింది!: ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



2లో

- జిల్లా కలెక్టర్లతో సీఎం చంద్రబాబు సమావేశం
- హాజరైన ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్
- చంద్రబాబుకు అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపణ

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
గురువారం12 డిసెంబర్ 2024

# ఏపీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్దాం.. కలెక్టర్ల సదస్సులో పవన్

కూడా ఎవరూ అభ్యంతరం చెప్పకపోవడం ఏమిటని పవన్ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అడ్మినిస్ట్రేషన్ పాత్ర లేదని, కేవలం వారు చెప్పింది వినడమే కానీ తప్పులు జరుగుతున్నాయని తెలిసినా వద్దని అధికారులు చెప్పక పోవడం ఏమిటన్నారు. రాజకీయ పాలన ఫెయిల్ అయితే అడ్మినిస్ట్రేషన్ దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేయాలన్నారు. అయితే అలా చేయకపోవడం వల్ల రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లు అప్పులు వచ్చాయని తెలిపారు. ఈ గుణపాఠం ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని లేకపోతే ప్రజలే తిరగబడతారన్నారు. సిరియా, శ్రీలంకలో ఏం జరిగిందో చూశామన్నారు. సైబరాబాద్‌లో రాళ్లు, రప్పలు మధ్య ఒక నగరాన్ని సీఎం చూడగలిగారన్నారు.కాగా, తమ పార్టీ కార్యాలయానికి వచ్చి జనం సమస్యలు చెప్తుంటే బాధ కలుగుతుందన్నారు. మొన్నీమధ్య సత్యసాయి జిల్లాలోని వాటర్ సప్లై ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు ఇవ్వలేదంటే అప్పటికప్పుడు సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని 30 కోట్ల రూపాయలు వారి జీతాలకు విడుదల చేశారన్నారు. కాకినాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి, మూడు చెక్ పోస్టులు పెట్టినా కూడా అక్రమ బియ్యం రవాణా జరుగుతుందని ఎవరిని నిందించాలో అర్థం కావట్లేదని పవన్ అసహనం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టులో ఎలా కసబ్ ఎంటర్ అయ్యాడో అలాంటి పరిస్థితులు ఉన్నాయన్నారు. నాడు జరిగిన సంఘటన వల్ల 300 మంది ప్రాణాలు పోయాయని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ అక్రమాలను అరికట్టడం కలెక్టర్ల బాధ్యత కాదా ? ఎస్పీ బాధ్యత కాదా ? ఎలా వదిలేశారు ? చాలా నిరాశాజనకంగా ఉంది అంటూ నిష్టూరమాడారు పవన్. ఎందుకంటే మేము డబ్బులు సంపాదించుకోవడానికి కాదని,, నిస్వార్థంగా ప్రజలకోసం తాము పని చేస్తున్నా మీ సహకారం ఉండట్లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని పవన్ సూచించారు.

ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం రూ.10లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని అంటూ స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

# అదే మనకు శ్రీరామ రక్ష : సీఎం చంద్రబాబు

ఎదుర్కొన్నాం. దేశంలో ఎవరైనా అతిక్రమించి వ్యవహరిస్తే వారిని ప్రజాస్వామ్యమే సరిదిద్దుతుంది. అది భారత రాజ్యాంగం గొప్పదనం. భారత రాజ్యాంగం అందరికీ సమానమే. కోటీశ్వరులకు ఎక్కువ ఓట్లు, సామాన్యులకు ఒక ఓటు... ఉండదు. దేశంలో అందరికీ ఒకటే ఓటు ఉంటుంది. ఆ ఓటే ఈ రోజు దేశాన్ని కాపాడుతోంది. కొన్ని దేశాల్లో పరిస్థితులు చూశాం. ఎప్పుడైతే ప్రజాస్వామ్యంలో దిద్దుబాట్లు జరగవో, నియంతలు పుట్టుకొస్తారు.

ఆ నియంతలను సాగనంపడానికి విప్లవాలు కూడా వస్తుంటాయి. ఇటీవలే సిరియాలో చూశాం... అంతకుముందు బంగ్లాదేశ్‌లో చూశాం. ప్రజల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నప్పుడు అలాంటి పరిస్థితులు వస్తాయి. కానీ భారతదేశంలో మాత్రం తరచుగా ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి... ప్రజాస్వామ్యమే శ్రీరామ రక్షగా నిలుస్తోంది. మేం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి ఎలా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమిస్తున్నామో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఇటీవలే ఐటీ మినిస్టర్ (లోకేశ్) అమెరికా వెళ్లారు. గూగుల్ కంపెనీ విశాఖ రావడానికి కృషి చేశారు. అలుపెరగకుండా శ్రమిస్తే ఫలితం వస్తుందనడానికి ఇదొక ఉదాహరణ. పాజిటివ్ గా పాటుపడితే ఫలితాలు కూడా పాజిటివ్ గానే ఉంటాయి. నేను ఒకప్పుడు ఐటీ గురించి మాట్లాడాను. ఆ తర్వాత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడాను. ఇప్పుడు డీప్ టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను. గూగుల్ తో ఒప్పందం చేసుకున్నది దాని గురించే. విశాఖలో భారీ టెక్ సెంటర్ ఏర్పాటు కానుంది. గూగుల్ వంటి దిగ్గజం విశాఖకు వస్తే వ్యూహాత్మకంగా అదొక గేమ్ చేంజర్ అవుతుంది. ఇక్కడ డేటా సెంటర్ ఏర్పాటు చేసి, ఏఐ, మెషీన్ లెర్నింగ్, డీప్ టెక్ సేవలను అందించగలిగితే.. దాన్ని సీ కేబుల్ తో మిగతా ప్రపంచానికి అనుసంధానం చేయగలిగితే... ఇది గ్లోబల్ సర్వీస్ హబ్ గా తయారవుతుంది. కష్టపడి పనిచేసినప్పుడు ఫలితాలు రాకపోతే ఉపయోగం ఉండదు. అందుకే హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్ చేయాలి. అందుకోసం రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ సొసైటీగా మార్చాల్సిన అవసరం ఉంది. అయితే నాలెడ్జ్ ఎకానమీకి, నాలెడ్జ్ సొసైటీకి తేడా ఉంది. ముమ్ముందు ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేసే పరిస్థితి రావాలనుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు అభిలషించారు.

వెలగపూడి - హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని కలెక్టర్లను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనకు ఆరు నెలలు పూర్తవుతున్న సందర్భంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. గత 6 నెలల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్నారు.

26 జిల్లాల కలెక్టర్లు, 40శాఖల అధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గతంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇది రెండో కలెక్టర్ల కాన్ఫరెన్స్. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ... విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్, డైరెక్షన్ కలెక్టర్లకు తెలియజేయడం ఈసమావేశ ముఖ్య ఉద్దేశమన్నారు. నాశనం జరిగిన దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానన్నారు.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని అంటూ ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

**అత్యధిక పింఛన్ లు ఇస్తున్న రాష్ట్రం ..**

దేశంలో ఎక్కువ పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని%% ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో తాము ఇస్తున్న పింఛన్‌లో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఏడాది స్కూళ్ల ప్రారంభం నాటికి టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. దీపం-2 పథకం కింద 40 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. సంక్రాంతి నాటికి ఆర్ అండ్ బీ రోడ్లపై గుంతలు ఉండకూడదని కలెక్టర్ల సదస్సులో సీఎం ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ కృషి వల్లే విశాఖకు గూగుల్ వచ్చిందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ వల్ల వైజాగ్‌లో ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కసి కోపం ఉన్నా..**

గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

**ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..**

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తోలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కు వ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్ట..**

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హెూల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని చంద్రబాబు అన్నారు.

రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

అమరావతిని 31 వేల కోట్ల రూపాయల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవరం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆర్బీఐకి కొత్త గవర్నర్.. బాధ్యతలు స్వీకరించిన సంజయ్ మల్హోత్రా

నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వివిధ హెూదాల్లో విధులు నిర్వర్తించారు. విద్యుత్తు, ఆర్థిక, పన్నులు, ఐటీ, గనులు తదితర రంగాల్లో సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తుండగా, అంతకుముందు ఆర్థిక సేవల కార్యదర్శిగా ఉన్నారు. ముఖ్యంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు.

**శక్తికాంత దాస్ పదవీ విరమణ..**

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం పదవీ విరమణ చేశారు. రిజర్వ్ బ్యాంక్ 25వ గవర్నర్‌గా ఆరేండ్లు పనిచేసిన ఆయన.. అప్పటి గవర్నర్ ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతో 2018 డిసెంబర్ 12న ఈ పదవిలోకి వచ్చారు. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. కేంద్ర ఆర్థిక శాఖలోని వివిధ హెూదాల్లో పనిచేశారు. ఈ క్రమంలోనే 8 కేంద్ర బడ్జెట్లలో భాగస్వాములయ్యారు. ఇక అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్‌లో రెండుసార్లు టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా దాస్ అగ్రస్థానాల్లో నిలవడం విశేషం.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక ఏపీ సీఎం చంద్రబాబు కృషి ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని తెలిపారు. ఆయన దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందన్నారు. దేశాభివృద్ధిని నడిపించేది ఐటీ రంగమే అని చంద్రబాబు ఇప్పటికీ నమ్ముతారన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విమానాశ్రయాల నిర్వహణలో సరికొత్త సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీని వాడుతున్నామన్నారు. డేటా ఎనలిటిక్స్‌ను ఉపయోగించి మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. విమానాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదన్నారు. విమానాశ్రయం ఉపాధి మార్గం... సాంస్కృతిక కేంద్రం కూడా అన్నారు. ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపు చూస్తోందన్నారు. వరంగల్, భోగాపురం ఎయిర్ పోర్టులను పూర్తి చేయాల్సి ఉందన్నారు. భోగాపురం విమానాశ్రయం 2026 జూన్ కల్లా పూర్తవుతుందన్నారు. మరో ఐదేళ్లలో 50 విమానాశ్రయాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

# జత కోసం జర్నీ! బోర్డర్ దాటి వస్తున్న మగ పులులు

- ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర కీకారణ్యం నుంచి రాకపోకలు
- ఇంద్రావతి, తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి బయటికి
- ఆదిలాబాద్, ఓరుగల్లు ప్రాంతంలో పులుల సంచారం
- పగ్ మార్క్స్ ఆనవాళ్లను గుర్తించిన అటవీశాఖ అధికారులు
- తాగునీరు, ఆహారం, ఆవాసం ఇప్పుడు వాటికి కీలకం
- ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అలికిడి
- పుచ్చ పంటలో సంచరించినట్టు పాద ముద్రలు
- ఆడ తోడు కోసమే మగపులుల వెంపర్లాట
- రోజూ 40 నుంచి 60 కిలోమీటర్ల దాకా ప్రయాణం
- స్పష్టం చేసిన అటవీ శాఖ అధికారులు
- ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లొద్దని సూచనలు



ఎటు చూసినా పచ్చదనం, ఎత్తైన గుట్టలు ఎన్నో వృక్షజాతులు మరెన్నో వన్యప్రాణులు. గోదావరి పరవళ్లు ప్రకృతి రమణీయతతో ఉమ్మడి వరంగల్ అభయారణ్యం అందరినీ ఆకట్టుకుంటుంది. ఏటూరునాగారం, పాకాల అరణ్యం ఒకప్పుడు పెద్ద పులులకు ఆవాసం. ఇప్పుడు మరోసారి ఈ ప్రాంతంలో పులి అలికిడి కనిపించింది. ఆహారానికి సరిపడా వన్యప్రాణులు, తాగునీరు, సేద తీరేందుకు అనువైన అటవీ ప్రాంతం ఉండడంతో పులులు ఈ ప్రాంతానికి వచ్చినట్టు తెలుస్తోంది.

**ఇంద్రావతి, తాడోబా టైగర్ రిజర్వుల నుంచే..** ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి, మహారాష్ట్రల్లోని తాడోబా టైగర్ రిజర్వుల్లో పులుల సంఖ్య ఎక్కువైంది. అక్కడ ఆహార కొరత ఏర్పడటంతో గోదావరి, ప్రాణహిత తీర ప్రాంతాలు దాటి తెలంగాణలోని ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లోని అభయారణ్యం వైపు వస్తున్నాయని అటవీ అధికారులు చెబుతున్నారు. ఇక్కడి అడవుల్లో శాకాహార జంతువులు అధికంగా ఉండడం వాటికి కలిసివస్తోందని అంటున్నారు.

**హాని తలపెడితే శిక్ష తప్పదు..** వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం వన్యప్రాణులను వేటాడితే కఠిన శిక్షలు విధిస్తారు. పులిని ఆట పట్టించినా, భయపెట్టినా ఆరు నెలల శిక్ష పడుతుంది. వేటాడితే నాన్ బెయిలబుల్ కేసు నమోదవుతుంది. మూడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. పులి నివాసం ఉండే అభయారణ్యంలోని కోర్ ఏరియాల్లో వేటాడితే 3 నుంచి 7 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. వేటాడినట్లు ఆధారాలుంటే వారెంటు లేకుండానే అరెస్టు చేయొచ్చు. అటవీ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటారు.

**ఈ మార్గంలోనే గోదావరి తీరం దాటి..** ఛత్తీస్‌గఢ్ కీకారణ్యం నుంచే పెద్దపులి ఓరుగల్లులోకి ప్రవేశించించినట్టు తెలుస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం చెలిమల, డోలి అభయారణ్యం మీదుగా కొత్తగుంపు, బోదాపురం అటవీ మార్గంలో గోదావరి తీర ప్రాంతంలోకి చేరుకున్నట్లు అటవీశాఖ ప్రాథమిక అంచనాకు వచ్చింది. ఇక్కడి పాదముద్రల (పగ్‌మార్క్స్) ఆనవాళ్ల ఆధారంగా ఆ మార్గమే రాకకు సులువైనదిగా అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఇక.. బోదాపురం సమీప పెద్దలంక భూముల్లో సాగు చేస్తున్న పుచ్చపంటల మీదుగా దాదాపు ఐదుకు పైగా చిన్ననీటి పాయలు దాటి గోదావరి ప్రవాహం వైపు వచ్చినట్టు తెలుస్తోంది. ఆ నదిని కూడా దాటినట్లు ఆవలి ప్రాంతమైన మంగపేట మండలం చుంచుపల్లి, రాజుపేట ప్రాంతాల్లో పాదముద్రలను అటవీశాఖ గుర్తించింది. ఇట్లా.. మల్లూరు అడవుల్లోకి ప్రవేశించి ఉండొచ్చనేది అటవీశాఖ అభిప్రాయం.

**మగ పులిగా అనుమానం..** ఈ ప్రాంతంలో సంచరిస్తుంది మగ పులిగా అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. పాదముద్రల ఆనవాళ్ల ఆధారంగా ఆరేండ్ల వయస్సు పైబడి ఉండొచ్చని అంచనా. కొత్త ఆవాసం, తోడు, ఆహారం కోసం రోజూ 40 నుంచి 60 కిలోమీటర్ల దాకా ఈ పులి ప్రయాణిస్తుందని అధికారులు అంటున్నారు. పెద్ద పులుల సంచారంతో కుమురంభీం, ములుగు జిల్లాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం తెల్లవారుజామున కుమురంభీం జిల్లా సిర్పూర్(టి) మండలంలోని హుడ్కిలి గ్రామంలో రైతు దంద్రే రావూజీ ఇంటి వద్ద కట్టేసిన దూడపై పులి దాడి చేసింది. అటవీ అధికారులు అక్కడి పాదముద్రలను పులివేనని నిర్ధారించారు. అదే పులిని మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో వేంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద, సాయంత్రం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు మాకిడి రైల్వే కేబిన్ సమీపంలో రైలు పట్టాలు దాటుతుండగా స్థానికులు గుర్తించారు.

**ములుగు జిల్లాలో మరో పులి..** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదాపురం, ఆలుబాక సమీపంలోని గోదావరి లంకలోనూ మంగళవారం మరో పులి సంచరించింది. బోదాపురం రైతు కొర్స నర్సింహారావు పుచ్చ పంట సాగు చేస్తున్నారు. సోమవారం రాత్రి పంటకు రక్షణగా వెళ్లి అక్కడ వేసుకున్న పాకలో నిద్రించారు. అర్ధరాత్రి పులి గాండ్రింపులు వినిపించాయి. మంగళవారం ఉదయం అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని పాదముద్రల ఆనవాళ్లను గుర్తించారు.

**మంగపేట మండలంలోకి..** ఒక్కో పాదముద్ర 5.5 అంగుళాల పొడవు, దాదాపు అంతే వెడల్పు విస్తీర్ణంలో ఉన్నాయని, వెంకటాపురం ఎఫ్ఆర్‌వో చంద్రమౌళి తెలిపారు. కొండాపురం-బోదాపురం మధ్య జిన్నెలవాగు (కొండాపురంవాగు) గోదావరిలో కలిసే ప్రాంతం నుంచి లంక భూముల మీదుగా సుమారు 4 కిలోమీటర్ల విస్తీర్ణంలో ప్రయాణించిన పెద్దపులి నదిని దాటి మంగపేట మండలం చుంచుపల్లి వైపు వెళ్లినట్లు ఆనవాళ్లు స్పష్టం చేస్తున్నాయని ఎఫ్ఆర్‌వో తెలిపారు.

**గతంలోనూ ఇలాగే..** 2020 ఆగస్టులో కన్నాయిగూడెం మండలం భూపతిపూర్, చిట్యాల అడవుల్లో తొలిసారి పులి అడుగులు కనిపించాయి. 2021 నవంబర్‌లో మంగపేట మండలం కొత్తూరు-మొట్లగూడెం మీదుగా భద్రాద్రి కొత్తగూడెం అడవుల్లోకి పులి వచ్చింది.

**ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..** పెద్దపులి సంచరించిన తీరం వైపు ఒంటరిగా వెళ్లొద్దని, చేతిలో కర్రలతో రక్షణగా గుంపులుగా తిరగాలని అటవీశాఖ అధికారులు అంటున్నారు. సమీప అడవుల్లోకి మూగజీవాలను మేతకు వదలొద్దని, పంట క్షేత్రాల వద్దకు సమూహంగా వెళ్లాలని తెలిపారు. పులి కనపడితే పరుగులు తీయొద్దని, ఎదురుగా వచ్చినా ధైర్యంగా ఉండాలని అంటున్నారు. తల వెనుక వైపు మాస్కులు పెట్టుకోవడంతో పులి గమనింపులో మార్పు వస్తుందని, పొలం పనులకు వెళ్లిన వారు సాయంత్రం 5 గంటల లోపు తమ ఇండ్లకు చేరుకోవాలని జాగ్రత్తలు సూచించారు.

# ఐపీసీ సెక్షన్ 498ఏ చట్టంతో కక్ష సాధింపు

కక్ష సాధింపు కోసం పెట్టిన ఈ కేసును కొట్టేయాలని తెలంగాణకు చెందిన ఒకరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ హైకోర్టు తన పిటిషన్‌ను కొట్టేయడంతో సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారణకు స్వీకరించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు తీరును తప్పుబట్టింది. వ్యక్తిగత కక్ష సాధింపు కోసమే ఈ కేసు పెట్టారని స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ కేసు కొట్టేయడాన్ని, నిరాకరించడం తప్పిదమని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**- నిర్ధారణ అయితే మూడేండ్ల జైలు..**

ఐపీసీ సెక్షన్ 498 ఏ లేదా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 86ను భర్త తరపువాళ్లపై కక్ష సాధించేందుకు భార్య ఓ ఆయుధంగా మార్చుకుంటోందని సుప్రీం కోర్టు ద్విసభ ధర్మాసనం విమర్శించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి కేసులు పెరుగుతుండడంపై సుప్రీం బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. నిరాధార ఆరోపణలతో అమాయకులను కేసుల్లో ఇరికిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పష్టమైన ఆధారాలు లేకుండా చేసే ఇలాంటి ఫిర్యాదుల ఆధారంగా భర్తను, భర్త కుటుంబ సభ్యులను ప్రాసిక్యూట్ చేయడం తగదని, ఈ తరహా ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసు యంత్రాంగానికి సుప్రీంకోర్టు సూచించింది.

**- ఐపీసీ సెక్షన్ 498 ఏ.. నాన్‌బెయిలబుల్ కేసు..**

భర్త, అతని కుటుంబ సభ్యులు వేధింపులకు పాల్పడిన సందర్భాల్లో భార్యకు రక్షణ కల్పించేందుకు ఉద్దేశించినదే ఐపీసీ సెక్షన్ 498 ఏ.. లేదా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సెక్షన్ 86.. ఈ సెక్షన్ ప్రకారం.. వరకట్నం కోసం, అదనపు కట్నం కోసం లేదా మరేదైనా కారణంతో ఆడాళ్లపై భర్త, అతని కుటుంబ సభ్యులు శారీరక, మానసిక వేధింపులకు పాల్పడితే ఐపీసీ 498 ఏ, బీఎన్ఎస్ 86 ప్రకారం కేసు నమోదు చేయవచ్చు. ఈ కేసుల్లో దోషిగా తేలితే భర్త, అతని కుటుంబ సభ్యులకు మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఈ సెక్షన్ కింద నమోదు చేసిన కేసుల్లో బెయిల్ పొందే వీలులేదు. ఇది నాన్ బెయిలబుల్ కేసు. అందుకోసమనే ఎక్కువ మంది మహిళలు భర్తతోపాటు అతని కుటుంబ సభ్యులను ఇరికించే యత్నంలో ఇలాంటి కేసులను ఎక్కువగా ఎంచుకుంటున్నట్టు సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.

# విశాఖలో గూగుల్ కార్యాలయం..

ఫలితాలు రావని, నిరంతరం ప్రయత్నిస్తుంటేనే ఫలితాలు వస్తాయన్నారు. విశాఖలో గూగుల్ ఏర్పాటుకు ఎంవోయూ కుదిరిందన్నారు.

**వైజాగ్‌లో గూగుల్ ఏర్పాటు..** ఐటి మంత్రి లోకేష్ అమెరికా వెళ్లి గూగుల్ వారిని సంప్రదించడంతో వారు వైజాగ్ రావడానికి ఒప్పుకున్నారని, ఇప్పుడు వారితో ఒప్పందం చేసుకున్నామని చంద్రబాబు తెలిపారు. మంత్రి లోకేష్ కృషితో గూగుల్ ఏర్పాటుకు మార్గం సుగమమైందని చెప్పారు. గూగుల్ ఎంవోయూతో విశాఖలో అధిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ మంచి సిటీ అని గుర్తించామని గూగుల్ వాళ్లు చెబుతున్నారన్నారు. విశాఖకు గూగుల్ వాళ్లు వస్తున్నారంటే అది ఓ గేమ్ చేంజర్ అవుతుందన్నారు. విశాఖలో డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ కనెక్టివిటీ వస్తే విశాఖ ఓ డీప్ టెక్ డెస్టినేషన్ అవుతుందన్నారు. ప్రజలు హార్డ్ వర్క్ కాకుండా స్మార్ట్ వర్క్ చేయాలని కోరుతున్నానని, ఆర్టీజీఎస్‌తో గూగుల్ ఓ ఒప్పందం చేశారని, ఆ ఒప్పందం ఎంతో మేలు చేస్తుందన్నారు. విశాఖపట్నం ఏజెన్సీ ఏరియాలో గంజాయి ఎక్కడ ఉందనేది గ్రహించామని, గూగుల్ శాటిలైట్ ద్వారా గుర్తించి డ్రోన్లు పంపి నాశనం చేయగలుగుతామని, గూగుల్‌తో ఒప్పందం రాష్ట్రంలోని యువతకు గుడ్ న్యూస్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**చంద్రబాబుకు పవన్ అభినందనలు..** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక అభినందలు తెలియజేశారు. "రాష్ట్రానికి గూగుల్‌ను తీసుకువచ్చేందుకు మీరు చేసిన ప్రయత్నం అభినందనీయం. ప్రతిసారి మీరు మీ సామర్థ్యాన్ని ప్రూవ్ చేస్తూనే ఉన్నారు" అంటూ సీఎంను పవన్ పొగడ్తలతో ముంచెత్తారు. బుధవారం ఉదయం సీఎం చంద్రబాబుతో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు.

# కాంగ్రెస్‌తో పొత్తు ప్రసక్తే లేదు: కేజ్రీవాల్

అవకాశం లేదు' అని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అన్నారు. 70 మంది సభ్యులు ఉండే ఢిల్లీ శాసన సభకు ఫిబ్రవరిలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి రెండు పార్టీలు పొత్తు కుదుర్చుకోవచ్చునని సూచిస్తూ మీడియాలో వార్తలు వచ్చిన దృష్ట్యా కేజ్రీవాల్ ఆ విధంగా స్పందించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరే అవకాశం లేదని కేజ్రీవాల్ ఈ నెలారంభంలో కూడా స్పష్టం చేశారు. కాంగ్రెస్ బుధవారం ఢిల్లీలో నిర్వహించదలచిన 'న్యాయ్ చౌపల్' కార్యక్రమాన్ని రద్దు చేయడం రెండు పార్టీల మధ్య పొత్తుపై ఇటీవల ఊహాగానాలకు తావు ఇచ్చింది.

# కేటీఆర్ వ్యాఖ్యలతోనే బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది: మంత్రి శ్రీధర్ బాబు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈరోజు నుంచి ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# చంద్రబాబు కాబట్టి సరిపోయింది!: ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి:** ఏపీ ప్రభుత్వం ఇవాళ జిల్లా కలెక్టర్లతో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రసంగిస్తూ... ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడానికి, ప్రభుత్వ పాలనను సమీక్ష చేసుకుని, సరిదిద్దుకుంటూ ముందుకు పోవడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలను, ఆదేశాలను అమలు చేయడం కోసం మనమందరం ఇవాళ ఇక్కడ సమావేశం అయ్యామని పేర్కొన్నారు. "సీఎం చంద్రబాబుతో నా ప్రస్థానం 30 ఏళ్ల కిందట ప్రారంభమైంది. 95లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎంత ఆరాటం, తపనతో పనిచేశారో... 30 ఏళ్ల తర్వాత కూడా అంతకుమించిన ఉత్సాహంతో ఆయన పనిచేస్తుండడం ఇవాళ చూస్తున్నాం. ఆయన వెంట సుదీర్ఘకాలం నడిచిన వ్యక్తిగా... ఆయనలో నాకు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఈ మిగిలిన జీవితం ఇక ప్రజల కోసమే అనే ఒక ప్రధాన లక్ష్యంతో, ప్రతి విషయంలోనూ ఒక మానవతా కోణం ఉండాలని ఆయన పడుతున్న తపన మనందరికీ స్ఫూర్తిదాయకం. అయితే, ఇది సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చేందుకు సమయం కాదు... క్లుప్తంగా విషయం వివరిస్తాను. నాలుగోసారి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఆయనకు వారసత్వంగా వచ్చింది... రూ.10 లక్షల కోట్ల అప్పు! అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి! అప్పులపై వడ్డీ చెల్లించడానికి మళ్లీ అప్పు చేయాల్సిన పరిస్థితి!

గత ఏడాది రాష్ట్ర ఆదాయంలో 99 శాతం జీతభత్యాలకు, పెన్షన్లకు మాత్రమే సరిపోయింది. అంతకుముందు సంవత్సరం చూస్తే.. జీతాలు చెల్లించడానికి కూడా అప్పులు చేశారు. చెల్లించాల్సిన బకాయిలే రూ.1.30 లక్షల కోట్లు ఉన్నాయి. అత్యంత బాధాకరమైన పరిస్థితి ఏమిటంటే... ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. ఒకవైపు అప్పులు, మరోవైపు రాష్ట్రంలో ఆగిపోయిన ప్రాజెక్టులు... ఇవీ చంద్రబాబుకు వారసత్వంగా వచ్చిన అంశాలు. మామూలు వ్యక్తి అయితే ఇలాంటి సమస్యలతో నిద్ర కూడా పోలేరు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఇబ్బంది లేదు. చంద్రబాబు ఎంతో సమర్థతతో ఒక్కో అంశాన్ని చక్కదిద్దుకుంటూ వస్తున్నారు" అని పయ్యావుల వివరించారు.

## కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**కస్తూర్భా పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది.. వివరాల్లోకి వెళితే...సారంగాపూర్ కస్తూర్భా పాఠశాలలో బుధవారం ఉదయం చేసే టిఫిన్ పూరీలు కావడంతో పలుమార్లు అదే నూనెను వాడంతో ఈ ఫుడ్ పాయిజన్ అయినట్టు తెలుస్తోంది. మరి కొంతమంది చలి కారణంగా శరీరంలో తిమ్మిర్లు వణుకులతో అల్లాడిపోయారు..గత కొద్ది కాలంగా కేవలం ప్రభుత్వ హాస్టల్లలోనే ఎక్కువగా ఫుడ్ పాయిజన్ అవుతున్నట్లు తెలుస్తోంది.ఇకనైనా నిర్లక్ష్యన్నీ వదిలి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కగకుండా సరైన ఆహారాన్ని అందించి శీతాకాలంలో చలి బారి నుండి విద్యార్థులను కాపడాలని విద్యార్థుల తల్లిదంద్రులు కోరుతున్నారు.

## ఆటో యూనియన్ నూతన బోర్డ్ ఏర్పాటు




**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**జగిత్యాల జిల్లా మండలం లోని లింగంపేట్ రైల్వే స్టేషన్ లో ఆటో యూనియన్ నూతన బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగింది లింగంపేట అంబారిపేట అంతర్గం మరియు హస్నాబాద్ గ్రామలా ఆటో లు అన్ని కలిపి రైల్వే స్టేషన్ దగ్గర శ్రీ వెంకటేశ్వర రైల్వే స్టేషన్ ఆటో అడ్డా ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆటో యూనియన్ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి జగిత్యాల జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు శెట్టి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అరుమల్ల శ్రీనివాస్ మరియు రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ అధ్యక్షులు జోగ రంజిత్, ఉపాధ్యక్షులు సింగంశెట్టి మారుతీ, జిల్లా ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ హాజీ, గాజుల శ్రీనివాస్ మరియు ఆటో యూనియన్ సభ్యులు మరియు స్టేషన్ మాస్టర్ వామన్ సార్ లింగపేట. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బాసర అమ్మవారిని దర్శించుకున్న కవి అందెశ్రీ



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ అమ్మవారు కొలువైన నిర్మల్ జిల్లా బాసర సరస్వతి దేవిని కవి అందెశ్రీ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనను ఆలయ అర్చకులు మరియు అధికారులు స్వాగతం పలికారు. ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన తీర్థ ప్రసాదాలు అందజేశారు

## శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహా ప్రతీష్టా మహెూత్సవానికి హాజరైన సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 11 :** కూకట్ పల్లి నియోజకవర్గం బాగ్అమీర్ లోని దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహా ప్రతీష్టా మహెూత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గజానంద్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మరదలిపై కత్తితో దాడి చేసిన వదిన



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**మరదలిపై వదిన కత్తితో దాడికి పాల్పడిన ఘటన బుధవారం మండల కేంద్రమైన ముధోల్లో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సాయి మాధవ్ నగర్ లో అద్దెకు ఉంటున్న ఎస్బీఐ ఉద్యోగి హనుమంత్ రావు భార్య అశ్విని ఆయన చెల్లి రిచాపై మారు వేషంలో వచ్చి కత్తితో దాడికి పాల్పడింది. గమనించిన స్థానికులు వెంటనే బాధితురాలిని హుటాహుటిన భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ముధోల్ సిఐ జి. మల్లేష్ పేర్కొన్నారు.

# జర్నలిస్టు పై దాడి చేస్తే సహించేది లేదు




### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి పత్రం

### మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 11 :**బాసర సినీ నటుడు మోహన్ బాబు పాత్రికేయుడు పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ బాసర మండల కేంద్రంలోని పాత్రికేయులు. ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు తక్షణమే సినీ నటుడు నిర్మాత అయిన పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని చెప్పనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మీడియా అధ్యక్షుడు,,మామ్మాయి మహేందర్ సీనియర్ పాత్రికేయులు బత్తిరి ప్రసాద్ హెచ్చరించారు. పాత్రికేయులు రవి మోజెస్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్వో కార్యాలయంలో ల్యాండ్ రికార్డుల్లో ఫోర్జరీ

### నిజాన్నీ బట్టబయలు చేస్తే చంపేస్తారా...

### ప్రాణ భయంతో పోలీస్ స్టేషన్ కు పరుగులు తీసిన బాధితులు

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో ల్యాండ్ ల ఫోర్జరీ జరిగింది. వివరాల్లోకి వెళితే... అరగుంట భూమిని గుంటనరగా మార్చిన ఘనత జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో జరిగింది.వివరాల్లోకి వెళితే... జగిత్యాల అర్బన్ లోని మోతి గ్రామంలో 2023 సంవత్సరం నుండి 2024 సంవత్సరం మధ్యలో ఫోర్జరీ చేసి ఒక గుంటను అధికంగా రాసినట్లు సమాచారం. భూ హక్కు దారుడైన బొల్లం అజయ్ కుమార్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. సంబంధిత అధికారులు విచారన చేయగా 164/ఇ 4 గంటలకు 5 గుట్టలుగా మార్చినట్లు తెలిసింది. అయితే నర్రా రమేష్ పై ఎక్కడ క్రిమినల్ కేసు అవుతుందోనని,నర్ర రమేష్ అతని భార్య మమత అలియాస్ లక్కమ్ శారదా ఆమె కొడుకు నర్ర కార్తిక్ కూతురు బిందు వర్శినిలతో కలిసి బొల్లం నర్సమ్మ, బొల్లం అజయ్ కుమార్, బొల్లం కిరణ్ కుమార్ లపై కత్తులతో మరియు ఇనుప రాడ్లతో విచక్షణ రాహితంగా దాడి చేశారు.దీనితో బాధితులు జగిత్యాల రూరల్ పోలీస్



స్టేషన్ కు పరుగులు తీశారు.రక్త స్రవం ఎక్కువ కావడంతో బాధితులను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

# ఫుడ్ ఫెస్టివల్ ఇన్ హంసవాయిని స్కూల్ బాసర

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**ఒక్కొక్కరూ ఇంటి దగ్గర నుంచి వివిధ రకాల వంటలు వండుకొని హంసవాయిని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు వినూత్న ప్రయత్నం చేశారు.బడి అంటే చదవడం.. రాయడం.. మానసికోల్లాసానికి ఆటలు ఆడుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని మండల విద్యాధికారి మైసజీ అన్నారు. నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని హంస వాహిని పాఠశాలలో మాత్రం వీటన్నింటితో పాటు మరొకటి కూడా నేర్పిస్తున్నారు. చదువుతోపాటు వివిధ రకాల వంటకాలను తయారుచేసి ప్రత్యేకంగా అన్ని రంగాల్లో శిక్షణ అందిస్తున్నారు. ఇందులో భాగంగానే వంటలు ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన కల్పిస్తూ పాఠశాలలో ఏడాదికొక్కసారి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పిల్లలతో వంట ఎలా చేయాలో నేర్పిస్తున్నారు. ఒక్కో తరగతి విద్యార్థినులతో ఎన్నో రకాల వంటలను తయారు చేయించారు. విద్యార్థినిలు క్యారెట్ హల్వా, పాయసం, రవ్వ లడ్డూలు, జొన్నరొట్టెలు, పూరీలు, మిర్చి బజ్జీలు ఇలా రకరకాల పిండి వంటలు సొంతంగా విద్యార్థిని విద్యార్థులు తయారు చేశారు.చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరీ తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అబ్బురపరిచారు. ప్రైవేటు పాఠశాలల్లో అధికంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంఈఓ. మైసజీతోపాటు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. నరసయ్య, పాఠశాల కరస్పాండెంట్ ఓంకార్ ఉపాధ్యా యులు అన్నారు.బడిలో నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా తరగతి వారీగా ఒక్కో విద్యార్థిని రూ.5 నుంచి రూ.30 వరకు పోగు చేసుకుని వారు చేయాలనుకున్న వంటలకు అయ్యే సామగ్రిని కొనుగోలు చేసుకుంటారు.కలసాకారం'బడికి వచ్చే సమయంలో ఇంటి నుంచి వంట పాత్రలను వెంట తెచ్చుకున్నారు. పాఠశాల ఆవరణలో తరగతి వారీగా విడిపోయి పరదాలతో డేరా వేసుకుని కాగితాలతో తయారు చేసిన కళాకృతులతో అలంకరించుకున్నారు. వాటి సమీపంలోనే కట్టెల పొయ్యి పెట్టి రుచికరమైన వంటలు చేశారు. పూర్తయిన వంటలను ప్రదర్శనగా పెట్టారు. ఉపాధ్యాయినులు వాటిని



రుచి చూసి ప్రశంసలు ఇచ్చారు. ఇంట్లో కనీసం అమ్మకు కూడా సాయం చేయని చేతులు.. తమ పిల్లలు కిచెన్‌లోకి వస్తే చేతులు కందిపోతాయేమో అని ఆలోచించే తల్లులు.. వీరు చేసిన వంటలు చూసి మురిసిపోవాల్సిందే మరి. వంటింట్లోకైనా వెళ్లని తమకు.. సులభంగా ఎలా తయారు చేయాలో నేర్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై ఇంట్లో అమ్మకు వంట చేయడంలో సహాయపడటానికి ఇది ఎంతో దోహదపడుతుందని సంబరపడిపోతున్నారు.

# ఆర్థిక భారం తగ్గించేందుకే కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం

### - జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 11 :** నిరుపేదల ఆర్థిక భారం తగ్గించేందుకే రాష్ట్ర ప్రభుత్వం వివాహం చేసుకున్న నిరుపేద మహిళల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు.బుధవారం వెంకటాపూర్ మండలంలోనీ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను 59 మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానాపై ఎనలేని ఆర్థిక భారం పడుతున్నప్ప టికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళ సంఘాలకు రుణాలు, ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ, ఎం పి ఓ, డిప్యూటి తహసిల్దార్, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధు లు, తదితరులు పాల్గొన్నారు.



# బిబికే ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ



**గొల్లపల్లి ( మన వెలుగు ) డిసెంబర్ 11:** నిరుపేదలకు తోచిన రీతిన సాయ మందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఎంత సంపాదించామన్న దానికంటే ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి అన్నారు. జగిత్యాల లోని శివ గాయత్రి,విశ్వ గాయత్రి వృద్ధ ఆశ్రమంలో ఏర సాని శ్రావణ్ కుమార్ జన్మదిన సందర్భంగా జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ( బి బి కే ) ఆధ్వర్యంలో 70 మంది నిరుపేదలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి చేతులమీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయా ఆశ్రమాల్లో ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ పలు సేవా కార్యక్రమాలద్వారా ఎంతోమంది యువతకు బి బి కే ఫౌండర్ బొమ్మెన కుమార్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆయన పేదలకు చేస్తున్న సేవల పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో బి బి కే ఫౌండర్ బొమ్మెన కుమార్ మాధవి దంపతులు,వృద్ధాశ్రమ అధ్యక్షులు ఎలుమిల్లి సత్తయ్య,సూర్యం,శ్రీకాంత్, మేనేజర్ రోహిణి,ఎలగందుల రూపేష్, ముక్తామని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల అచంచల విశ్వాసంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది





- కొత్తకోట రోడ్డు విస్తరణ పేరుతో.. చెత్త కోటగా మార్చింది బిఆర్ఎస్ పార్టీ
- ఆదాయం వచ్చే మున్సిపల్ భవనాన్ని కూల్చిన బిఆర్ఎస్ నాయకుల అంతరార్థం ఏమిటి
- పదేళ్ల కాలానికి ముందు ప్రస్తుతం ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆస్తుల సంపాదన ఎంత
- పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని అక్రమంగా ఆరగించి దోచుకుంది ఎవరు
- ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది
- మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 11 :**ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం మీద మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని మదనాపురం మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. నవోదయ పాఠశాల బిఆర్ఎస్ పార్టీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే ఆల కృషివల్లె వచ్చిందని మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలకు బుధవారం కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకరులు ఏర్పాటు చేయడం జరిగింది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై అచంచల నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన ఏడాది కాలంలో రాష్ట్రంలో మహిళలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం చేయడం తప్ప ఎలాంటి ప్రజా సంక్షేమ పథకాలు అమలు లేదని మాజీ ఎమ్మెల్యే ఆల చేసిన ఆరోపణలపై మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో ఓటమి ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని వదిలేసి వెళ్లినట్టుందని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజాసంక్షేమ పథకాలను చూస్తూ ఈ విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు , యావత్ భారత దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల మేరకు భారీ మొత్తంలో రుణమాఫీ చేసిందని.. గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్లకు ఉచిత కరెంటు , 500 రూపాయలకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్, రైతులకు క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ధీమా వ్యక్తం చేశారు. సన్న వడ్లకు క్వింటాల్కు 500 రూపాయలు చొప్పున బోనస్ తీసుకున్న మీయొక్క బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను అడిగి నిర్ధారించుకోవాలన్నారు. అవినీతి అక్రమలకు పాల్పడే బిఆర్ఎస్ నాయకులైన మీ అనుచరులు ప్రభుత్వ బోనస్ సొమ్మును కాజేసేనేపంతో ఇతర రాష్ట్రాలలో పండించిన వడ్లను తెలంగాణ రాష్ట్రనికి తరలిస్తూ బోనస్ సొమ్మును కాజేచేయాలని చూసి పోలీసులకు పట్టుబడిన దొంగలను అడిగి తెలుసుకోవాలని విమర్శించారు. గడచిన కాంగ్రెస్ సంవత్సర పాలన కాలంలో రైతులు ప్రజలు ఏ ఒక్కరు సంతోషంగా లేరని మాజీ ఎమ్మెల్యే చేసిన విమర్శలకు.. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలల్లో నిరుద్యోగులకు ఏ ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని కోచింగ్ల పేర్లతో నిరుద్యోగ యువత కుటుంబాలు అప్పుల బాధతో రోడ్డున పడి ఆత్మహత్యలు చేసుకున్న రోజులు ఉన్నాయన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల పేరుతో పరీక్షలు ఏర్పటు చేసి ప్రశ్నాపత్రాల లీకేజీల పేరుతో యువత జీవితాలతో ఆడుకున్నది ఎవరని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలో టీచర్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి 11వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అంతేకాకుండా దేవరకద్ర నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా 2500 మంది విద్యార్థులు చదువుకునేందుకుగాను యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు , కొత్తకోట పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల పునర్నిర్మాణానికి కోటి యాభై లక్షలు , ప్రజా ఆరోగ్య సంక్షేమనికి 50 పడకల ఆస్పత్రిని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికారం ఎవరికి ఎప్పుడు శాశ్వతం కాదని పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి కారిడార్ రూపకల్పనాకు 110 కోట్లు , కొత్తకోట పట్టణానికి ప్రతి నెల 50 వేల రూపాయల ఆదాయం ఉన్నటువంటి కొత్తకోట మున్సిపల్ భవనాన్ని కూల్చివేస్తూ.. అదనంగా 50 వెలు అద్దె చెల్లించి బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ భవనంలో మున్సిపల్ భవనం ఏర్పాటు చేయడంలో బిఆర్ఎస్ స్థానిక నాయకుల అంతరార్థం ఏమిటో తెలియజేయాలన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో కొత్తకోట పట్టణాన్ని అస్తవ్యస్తం కొత్తకోటము చెత్త కోటగా మార్చేశారని.. ప్రజాధనంతో సంత బజార్ స్థలంగా ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ భూమిని అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం సంఘాలకి ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు. ఎన్నికల అడవిలో శంకుస్థాపనలు , దళిత బంధు అనే పేర్లతో ప్రజలను మోసం చేస్తూ ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేస్తే అక్రమంగా సంపాదించుకోవడం.. తమకు కావలసినవారికి పనులు చేయడమే తప్ప.. ప్రజల కోసం గాని ప్రజా సంక్షేమం కోసం గాని పనిచేసిన దినాలు లేవని పేర్కొన్నారు. మరి మన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ దేవరకద్ర నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాలను , సీసీ కుంట మండలానికి ఇంటర్మీడియట్ కాలేజీని ఏర్పాటు చేశారని గంటాపరంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు జే.ఎన్ బోయేజ్ , వేముల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి శేఖర్ రెడ్డి , మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ , జే.యం మిషేక్ , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పాపయ్య రవీందర్ రెడ్డి , ముంత బాలరాజు యాదవ్ ,కురుమూర్తి దేవస్థాన కమిటీ మెంబర్ బాదం వెంకటేశ్వర్లు , డీలర్ శ్రీనివాస్ రెడ్డి , ముంత లక్ష్మయ్య యాదవ్ , మోహన్ రెడ్డి , అంజన్న యాదవ్ , దిలీప్ , వెంకటేష్ , సలీం , నవీన్ , శ్యామ్ , మందడి సుదర్శన్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతమైన న్యాయంపై దృష్టి

- సైబరాబాద్ సీపీ క్రైమ్ కేసులపై సమీక్షలు
- శంషాబాద్ డీసీపీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం



**శేర్లింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 11 :**శంషాబాద్ డీసీపీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్ అధ్యక్షతన క్రైమ్ రివ్యూ మీటింగ్ జరిగింది. శంషాబాద్ మండలంలో జరుగుతున్న విచారణలను అంచనా వేయడం, నేరాల నివారణ వ్యూహాలను పెంపొందించడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దర్యాప్తులను పరిష్కరిం చడం కేసు పురోగతిని వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించి, అన్ని కేసుల స్థితిని సీపీ సమీక్షించారు. కొనసా గుతున్న ట్రయల్స్ కోసం ఛార్జ్ షీట్ నంబర్లను భద్రపరచ డానికి సెక్షన్ 174 కేసులను వెంటనే పరిష్కరించేందుకు న్యాయ అధికారులతో సమన్వయాన్ని మెరుగుపరచడం పై దృష్టి సారించారు. మహిళలు, పిల్లలపై నేరాలు, కిడ్నాప్‌లు, తప్పిపోయిన వ్యక్తులకు సంబంధించిన కేసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలు, రౌడీ కార్యకలాపాలు, ఆస్తి సంబంధిత నేరాలు, ఫోర్జరీ, దోపిడీ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) చట్టం కింద కేసులను పరిష్కరించడానికి వ్యూహాలపై చర్చించారు. ముఖ్యంగా గ్యాంగ్ అపహరణలు, హత్యలు, స్నాచింగ్‌లు మోసాలకు సంబంధించిన అన్ని కేసులలో సత్వర చర్య యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించాలని, కేసుల విచారణలో జాప్యం జరగకుండా సకాలంలో అరెస్టులు చేయాలని అధికారులను కోరారు. సైబర్ క్రైమ్‌లను ఎదుర్కోవడానికి డిజిటల్ మోసాలను నిరోధించడానికి ప్రజల అవగాహన ప్రచారాలు కీలకమైనవిగా హైలైట్ చేయబడ్డాయి. కమీషనర్ సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించారు, సాక్ష్యాధారాల సేకరణ నేరారోపణలను నిర్ధారించడంలో వారి పాత్రను నొక్కి చెప్పారు. నాన్-బెయిలబుల్ వారెంట్ (ఎన్ బి డబ్ల్యూ)ని పరిష్కరించడానికి అలవాటైన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలతో స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ( ఎస్ఓటి) క్రైమ్ కంట్రోల్ స్టేషన్ (సీసీస్ )పనితీరు సమీక్షించబడింది. పోలీసు అధికారులు న్యాయ అధికారుల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, పోక్సో చట్టం అమలును మెరుగుపరచడం అన్ని కేసులలో శిక్షా రేట్లను మెరుగుపరచడం వంటి ఆదేశాలతో సమావేశం ముగిసింది. శంషాబాద్ డీసీపీ తదితరులు పాల్గొన్నారు. బి. రాజేష్, క్రైమ్స్ డిసిపి కె. నరసింహ, ఐపిఎస్., సైబర్ క్రైమ్స్ డిసిపి బి. శ్రీబాల, డబ్ల్యు అండ్ సిఎస్‌డబ్ల్యు డిసిపి సృజన కర్ణం, శంషాబాద్, ఎస్ఓటి డిసిపి శ్రీనివాస్, ఎడిసిపి కె. రామ్ కుమార్, ఎస్‌బి ఎడిసిపి రవికుమార్, సిసిఎస్ ఎసిపి శశాంక్రెడ్డి, శంషాబాద్ ఎసిపి కె. శ్రీనివాసరావు, షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి, శంషాబా ద్ మండలం ఎస్ హెచ్ ఓలు, సబ్-ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నతసీఎం క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి . వివిధ ఆటల పోటీల లో ప్రతిభ కనబరిచిన 108 మంది క్రీడా కారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ బాలుర లో తారోడా తండా,మొదటి స్థానం లో రెండవ స్తానం లోవిట్టోలి స్థానంలో నిలువుగా ,బాలిక కబడ్డీ పోటీలో మొదటి స్థానం లో ఆష్టా,రెండవ స్థానంలో ముధోల్ జీపీ లు నీలిశాయి. వాలిబల్ లో మొదటి స్థానంలో ఎడ్ బిడ్,ద్వితీయ స్థానంలో ముధోల్ జీపీ, బాలికలో మొదటి స్థానంలో విట్టోలి తండా,ద్వితీయ స్థానంలో ముధోల్ ఖోఖో లో బాలుర విభాగంలో మొదటి స్థానంలో ఆష్టా,ద్వితీయ స్థానంలో విట్టోలి తండా,బాలిక విభాగంలో మొదటి స్థానం లో ఆష్టా, ద్వితీయ స్థానం లో ఎడ్ బిడ్ గ్రామ పంచాయతీ లు నిలశాయని తెలిపారు వీరికి అధికారులు మెమొంటో, కప్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్,యంపీడీవో శివకుమార్,ఎమ్ఈవో రమణ రెడ్డి,గ్రామపంచాయితి ఈవో ప్రసాద్ గౌడ్,పిడి శ్రీనివాస్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,పీఈటీలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రబింద్రాలో ఘనంగా గీతా జయంతి ఉత్సవాలు



**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 11 :**మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాలలో బుధవారం గీతా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత్ గీత మహత్యాన్ని ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ వివరించారు. భగవద్గీత ఎంతో పవిత్రమైనదని మానవుని జీవితంలో వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిందని తెలిపారు. విద్యార్థి దశ నుండి పవిత్ర గ్రంథాలను అధ్యయనం చేయడం వల్ల ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక జ్ఞానమే ఉన్నతమైన జీవితానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గీతామహాత్యాన్ని ఉపన్యాసం ద్వారా తోటి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు భగవద్గీత ప్రతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్ పోతన్న యాదవ్, చైర్మన్ భీమ్రావు దేశాయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యాన్ని చక్కెరలు ఎలా ప్రభావితం చేస్తాయంటే..?

తీపి అధికంగా తినడం అన్నది శరీరానికి చేదు చేసే విషయం అని చాలా రోజుల నుంచీ మనకు తెలిసిందే. అయితే తరచూ చక్కెరలు తీసుకోవడం వల్ల గుండెజబ్బులు వచ్చే అవకాశాలు అధికం అవుతాయని ఇటీవలి ఓ అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా అధిక చక్కెరలు కలిపిన పానీయాలు తాగడం వల్ల గుండెపోటు, హృదయ వైఫల్యం, గుండె కొట్టుకోవడంలో తేడాల్లాంటి తీవ్ర సమస్యల బారిన పడతారని ఈ నివేదిక పేర్కొంది. స్వీడన్‌లోని లండ్ యూనివర్సిటీలో జరిగిన పరిశోధనలో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. రెండు బృందాలుగా దాదాపు 70 వేల మందిని సుదీర్ఘకాలం పాటు పరిశీలించిన శాస్త్రవేత్తలు.. గుండె ఆరోగ్యాన్ని చక్కెరలు ఎలా ప్రభావితం చేస్తాయన్న అంశానికి సంబంధించి వివిధ ఆసక్తికర అంశాలను వెల్లడించారు. తీపి ఎంత మోతాదులో తీసుకుంటున్నాం అన్నదే కాదు, ఏ రూపంలో, ఎక్కడి నుంచి తీసుకుంటున్నాం అన్నదీ ముఖ్యమేనని ఈ పరిశీలనలో బయటపడింది. ఇందుకోసం చక్కెరలు తీసుకునే విధానాన్ని మూడు రకాలుగా విభజించారు%ౌ% ఏదైనా పదార్థంతో పాటు అద్దుకోవడానికి తేనె, పంచదారలాంటివి తీసుకోవడం, కేకులు, పేస్ట్రీల్లాంటివి తినడం, మూడోది యాడెడ్ షుగర్స్ ఉండే పానీయాలు తాగడం. ధమనుల సమస్యలు, గుండె కొట్టుకోవడంలో సమస్యలు, రెండు రకాల గుండెపోట్లు ఇలా మొత్తం ఏడు రకాల హృదయ సంబంధ వ్యాధులను దీనికి సంబంధించి పరిగణనలోకి తీసుకున్నారు.

# వింటర్ వైరస్‌లకు వెరవొద్దు.. సీజనల్ వ్యాధుల్ని తప్పించుకుందాం

%ఔఱఅ్‌వతీ ఎఱతీబం% ఎ శీతకాలంలో సహజంగానే వైరస్‌ల ప్రభావం ఎక్కువ. వీటితోపాటు బ్యాక్టీరియాలు కూడా తమ ప్రతాపం చూపుతున్నాయి. కొన్ని వైరస్‌లలోని జన్యువులలో ఉత్పరివర్తనలు (మ్యుటేషన్) జరగడం వల్ల కొత్తరకం వైరస్‌లు ఏర్పడతాయి. ఇవి మందులకు తొందరగా లొంగవు. వేగంగా వ్యాప్తి చెంది విజృంభిస్తాయి. ఒక్కోసారి ఆ వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా ప్రబలే ప్రమాదమూ ఉంది. గతేడాది చలి కాలంలో ఎడినో వైరస్ పిల్లలపై తీవ్రంగా ప్రభావం చూపింది. ఈ సంవత్సరం ఇన్‌ఫ్లూయెంజా, మైకోప్లాజ్మా, ఆర్ఎస్ వైరస్‌లు పిల్లలకు ఎక్కువగా సోకుతున్నాయి. వీటిలో మైకోప్లాజ్మా తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. చలి కాలంలో చిన్నారులు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదముంది? వాటివల్ల కలిగే అనర్థాలేమిటి? ఈ సీజన్‌లో మైకోప్లాజ్మా బారినపడకుండా చిన్నారులను ఎలా కాపాడుకోవాలి? ఆ వైరస్‌కు గురైతే ఎలా గుర్తించాలో నేటి 'ఊపిరి'లో తెలుసుకుందాం.

చలికాలంలో అనారోగ్యం కలిగించే వైరస్‌ని 'వింటర్ వైరస్' అంటారు. వీటిలో రైనో వైరస్, ఎంటిరో వైరస్, కరోనా వైరస్, ఇన్‌ఫ్లూయెంజా (ఫ్లూ) పిల్లలకు ఎక్కువగా సోకుతుంటాయి. ఈ సీజన్‌లో పిల్లలపై ఆర్ఎస్‌వీ, మైకోప్లాజ్మా బ్యాక్టీరియా అధికంగా ప్రభావం చూపుతాయి. వీటి తర్వాత ఇన్‌ఫ్లూయెంజా(ఫ్లూ) వైరస్ ఎక్కువమందిపై ప్రభావం చూపుతుంటుంది. 1-5 ఏండ్ల మధ్య వయసు పిల్లలు ఎక్కువగా ఆర్ఎస్ వైరస్ బారినపడుతుంటారు. అలాగే ఒక్కో సంవత్సరం ఒక్కో రకమైన వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా మారుతున్నది. ఇలా ఏడాదికి ఒక వైరస్ పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండా పుట్టిన (ప్రీమెచ్యూర్డ్) పిల్లలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, పుట్టుకతో గుండె సమస్యలు ఉన్న బాలలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలకు ఈ వైరస్‌లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉంది. వీటి ప్రభావం కూడా అధికంగా ఉంటుంది.

మైకోప్లాజ్మా

ఈ సంవత్సరం మైకోప్లాజ్మా బ్యాక్టీరియా విజృంభిస్తున్నది. ఇది పిల్లల్లో న్యుమోనియా కలిగిస్తుంది. సాధారణంగా మైకోప్లాజ్మా ఐదేండ్లు పైబడిన పిల్లలకు సోకుతుంది. కానీ, ఈ సీజన్‌లో 5 ఏండ్లలోపు పిల్లలకు కూడా వస్తున్నది. ఈ బ్యాక్టీరియా వల్ల న్యుమోనియా బారినపడుతున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నది. మైకోప్లాజ్మా ఈ స్థాయిలో విజృంభించడం దేశంలో ఇదే తొలిసారి.

మైకోప్లాజ్మా లక్షణాలు

జ్వరం

దగ్గుజి

ఆయాసం

శ్వాస సమస్య

శరీరంపై ఎర్రని చారలు

రక్త కణాలు త్వరగా క్షీణించడం

నిర్ధారణ పద్ధతులు

లక్షణాల ఆధారంగా వ్యాధి అంచనా

ఐజీఎం పద్ధతిలో రక్త పరీక్షలు

పీసీఆర్ పరీక్షలు

01

చికిత్సా విధానం

మైకోప్లాజ్మా సోకిన రోగికి ప్రత్యేక చికిత్సా విధానమంటూ లేదు. లక్షణాల ఆధారంగా సపోర్టివ్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. న్యుమోనియా బారినపడితే అది ఏ రకమైన వ్యాధి? దానికి కారణం ఏమిటి? తెలుసుకోవాలి. న్యుమోనియాకి కారణాన్ని గుర్తించకుండా గుడ్డిగా చికిత్స చేస్తే కోలుకోరు. కొందరికి ఐసీయూ చికిత్స అవసరం ఏర్పడవచ్చు. ఆలస్యం చేస్తే ప్రమాదకరంగా పరిణమించవచ్చు.

ఆర్ఎస్ వైరస్

రెస్పిరేటరీ సిన్సీషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) ఒక సీజనల్ వైరస్. సీజన్ వ్యాధుల్లో మైకోప్లాజ్మా తర్వాత ఆర్ఎస్‌వీ రెండోస్థానంలో ఉంది. ఇది జూలై %-% డిసెంబర్ మధ్య ప్రభావవంతంగా ఉంటుంది. గుండె సమస్యలున్న పిల్లలు, నెలలు నిండక ముందు (ప్రీ మెచ్యూర్డ్) పుట్టిన పిల్లలపై ఆర్ఎస్‌వీ ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం, నోటి తుంపర్లు ద్వారా వైరస్ వ్యాప్తి జరుగుతుంది. రోగి వాడిని వస్తువులు వినియోగించినా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

వ్యాధి లక్షణాలు

జలుబు

దగ్గు

స్వల్ప జ్వరం

ఆయాసం

ఊపిరితిత్తుల్లోని వాయు నాళాలు మూసుకుపోయి శ్వాస సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు శరీరానికి కావాల్సినంత ప్రాణవాయువు అందదు.

చికిత్సా విధానం

ఆర్ఎస్‌వీ బారినపడిన రోగి కోసం ప్రత్యేకంగా మందులేవీ లేవు. లక్షణాలను బట్టి చికిత్స చేస్తారు. కొందరికి ఐసీయూ చికిత్స కూడా అవసరం పడవచ్చు. సాధారణంగా ఏడాదిలోపు వయసు పిల్లల్లో వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల 1- 5 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో కూడా కనిపిస్తున్నది. తల్లిదండ్రులు ఈ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో చికిత్స చేయించాలి.

ఇన్‌ఫ్లూయెంజా

ఇన్‌ఫ్లూయెంజా సాధారణ సీజనల్ వ్యాధి. అలాగని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగానూ మారవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఇన్‌ఫ్లూయెంజా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దీనివల్ల న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురవుతాయి. అప్పుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా కూడా ఒక అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఫ్లూ ఉన్నవారు తుమ్మినా, దగ్గినా తుంపర్ల ద్వారా గాలిలో వ్యాపిస్తూ ఇతరులకు సోకుతుంది. ఇంట్లో ఒకరికి సోకితే దాదాపు అందరినీ చుట్టేస్తుంది.

లక్షణాలు

తీవ్రమైన జ్వరం

దగ్గు, జలుబు

ఒంటి నొప్పులు

గొంతు నొప్పి

ఆయాసం

చికిత్సా పద్ధతులు

ఇన్‌ఫ్లూయెంజాకు ప్రత్యేకమైన చికిత్స లేదు. లక్షణాలను బట్టి మందులతో చికిత్స చేస్తారు. ఇన్‌ఫ్లూయెంజాను గొంతు, ముక్కు ద్వారా స్వాబ్ పరీక్షలు నిర్వహించి ఏ రకమైన వైరస్ సోకిందో నిర్ధారించవచ్చు. ఈ వ్యాధి సోకిన పిల్లలకు చికిత్స ఆలస్యం చేస్తే ఆరోగ్యం విషమించే ప్రమాదం ఉంది.

90 శాతం సీజనల్ వ్యాధులను జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు.

సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ముఖానికి మాస్క్ ధరిస్తే ఫ్లూ నుంచి రక్షణ పొందవచ్చు.

# ఏకకాలంలో విజృంభిస్తోన్న రెండు ప్రాణాంతక వ్యాధులు..




గత కొన్ని వారాలుగా ఆఫ్రికాలో మార్బర్గ్ వైరస్ కేసులు పెరుగుతున్నాయి. ఈ వైరస్ కారణంగా 60 మందికి పైగా మరణించారు. ఇంతలో నేను ఉన్నా అంటూ వ్యాధి కేసులు కూడా ఆఫ్రికాలో వేగంగా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి కారణంగా 140 మందికి పైగా మరణించారు. ఏకకాలంలో రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి కొత్త మహమ్మారి వచ్చే అవకాశం ఉందని ప్రపంచాన్ని అలెర్ట్ చేసింది.%కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు మరణించారు. ఆ తర్వాత మంకీపాక్స్ వైరస్ కూడా 100కి పైగా దేశాల్లో వ్యాపించింది. కొన్ని కేసులు ఇంకా నమోదు అవుతూనే ఉన్నాయి. కొన్ని వారాల క్రితం మార్బర్గ్ వైరస్ కూడా వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికాలో ఈ వైరస్ వేగంగా విస్తరిస్తోంది. ఇంతలో.. డిసీజ్ %శ% అనే కొత్త వ్యాధి మానవాళికి ముప్పుగా మారింది. ఆఫ్రికాలో 300 కంటే ఎక్కువ %శ% కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ బాడిన పడి 140 మందికి మరణించారు. రెండు ప్రాణాంతక వ్యాధుల కేసులు ఏకకాలంలో పెరుగుతున్నాయి. అటువంటి పరిస్థితిలో.. %ఔనూ% ప్రజలను అప్రమత్తం చేసింది. తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఈ వైరస్ కేసుల ప్రమాదం పెరుగుతున్న దృష్ట్యా.. కొత్త అంటువ్యాధి వచ్చే అవకాశం కూడా పెరుగుతోంది. 2018 సంవత్సరంలో డిసీజ్ %శ% గురించి సమాచారాన్ని ప్రపంచానికి తెలియజేసింది. అయితే ఈ వ్యాధి ఏదైనా వైరస్ లేదా బ్యాక్టీరియా వల్ల వస్తుందా అనేది ఇప్పటి వరకు తెలియదు. ఇప్పటికే ఆఫ్రికాలో హీంబర్గ్ వైరస్ కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. అటువంటి పరిస్థితిలో వ్యాధి %శ% కేసుల కారణంగా..రెండు వ్యాధులు ఏకకాలంలో వ్యాప్తి చెందుతున్నాయి. ఈ రెండూ చాలా ప్రమాదకరమైనవి. వీటిలో ముందుగా డిసీజ్ ఎక్స్ గురించి తెలుసుకుందాం.

డిసీజ్ %శ% ఒక ప్రమాదకరమైన వ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ వ్యాధి మరణాల రేటు చాలా ఎక్కువ. ఏడు నెలల క్రితమే ఈ వ్యాధికి సంబంధించి హెచ్చరిక జారీ చేశారు. ఇప్పుడు ఈ డిసీజ్ కేసులు పెరుగుతున్నాయి. వ్యాధి రావడానికి గల కారణమేమిటి అనే విషయంలో సరైన సమాచారం లేదు. ఈ వ్యాధి కోవిడ్ కంటే ప్రమాదకరమైనది, ఈ వ్యాధి కేసులు ఆఫ్రికాలో నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి.ఏడు నెలల క్రితం %ఔనూ% కొన్ని అంటు వ్యాధులను గుర్తించింది. ఈ వ్యాధులు కొత్త అంటువ్యాధులకు కారణమవుతున్నాయని పేర్కొంది. ఈ వ్యాధుల్లో మార్బర్గ్, జికా, ఎబోలా వైరస్, డిసీజ్ %శ% అత్యంత ప్రమాదకరమైనవిగా పరిగణించబడ్డాయి. ఇప్పుడు డిసీజ్ %శ% , మార్బర్గ్ రెండు కేసులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. దీంతో కొత్త మహమ్మారి వస్తుందన్న భయం ప్రజలను వెంటాడుతోంది.

మార్బర్గ్ వైరస్ గబ్బిలాల నుంచి మనుషులకు వ్యాపించింది. ఇది అంటువ్యాధి.. ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. ఆఫ్రికాలో ఈ వైరస్ కారణంగా 60 మందికి పైగా మరణించారు. మార్బర్గ్ వైరస్‌ను రక్తస్రావం కంటి వ్యాధి అని కూడా అంటారు. ఈ వైరస్ శరీరంలోని ఏ భాగం నుంచి అయినా రక్తస్రావం అయ్యేలా చేస్తుంది. వ్యాధి సోకిన తర్వాత తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే, రోగి 10 రోజుల్లో చనిపోవచ్చు. ఇప్పటి వరకు ఈ వైరస్‌కు వ్యాక్సిన్ లేదా ఔషధం లేదు. వ్యాధి %శ% వలె, మార్బర్గ్ కూడా మొదట్లో ఫ్లూ వంటి లక్షణాలతో మొదలవుతుంది. అందుకనే ఈ వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించడం కొంచెం కష్టతరంగా మారింది.

ఆఫ్రికాలో ఏకకాలంలో రెండు వైరస్‌లు విస్తరిస్తున్నాయని అంటువ్యాధి నిపుణుడు డాక్టర్ జుగల్ కిషోర్ తెలిపారు. ప్రస్తుతం వీటి వ్యాప్తి ఒక దేశానికే పరిమితమైనప్పటికీ ఇది ప్రమాదానికి సంకేతం. అయితే ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదు.. కానీ ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎందుకంటే మార్బర్గ్ , డిసీజ్ %శ% రెండూ అంటు వ్యాధులు. ఒక వ్యక్తి నుంచి మరొకరికి వ్యాపించవచ్చు. వీటికి సంబంధించి అలర్ట్ కూడా జారీ చేశారు. అందువల్ల జలు ప్రభావిత దేశాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అంతేకాదు మీ కుటుంబంలో ఎవరైనా ఈ దేశాల నుంచి వచ్చినట్లయితే.. వారి ఆరోగ్యం పట్ల నిరాతరం ప్రత్యేక శ్రద్ధ వహించమని సూచిస్తున్నారు.

## సిరియా అధ్యక్షుడి పతనం రష్యా ప్రతిష్ఠను దెబ్బతీసిందా?



రష్యా సైనిక సహకారంతో బషర్ అల్-అసద్ దాదాపు పదేళ్లపాటు సిరియాలో అధికారంలో ఉన్నారు. రెండు రోజుల కిందటి వరకు ఆయన పాలన కొనసాగింది.అసద్ పాలన అంతమై ఆయన దేశం నుంచి పారిపోయారు.అసద్‌కు, ఆయన కుటుంబానికి మానవతా సాయం కింద రష్యా ఆశ్రయం అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని రష్యన్ మీడియా సంస్థలు వెల్లడించాయి.సిరియాలో పరిణామాలు కొద్దిరోజుల్లోనే మారిపోవడంతో రష్యా ప్రభుత్వం ఈ పరిస్థితులను నివారించలేకపోయింది.దీంతో సిరియాలో జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు రష్యా మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఒక గ్లోబల్ పవర్‌గా అవతరించాలని సంకల్పించిన రష్యా, అసద్‌కు మద్దతుగా 2015లో వేలాది సైనికులను పంపింది.సోవియట్ యూనియన్ వెలుపల పశ్చిమ దేశాల ఆధిపత్యానికి వ్లాదిమిర్ పుతిన్ విసిరిన మొదటి సవాలు ఇది.పుతిన్ అనుకున్నట్లుగానే ఆయన ప్రయత్నం ఫలించింది. ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తూ, పుతిన్ 2017లో సిరియాలోని రష్యన్ మేయ్‌మిమ్ ఎయిర్ బేస్‌ను సందర్శించారు. మిషన్ పూర్తయిందని ఆయన ప్రకటించారు.రష్యన్ వైమానిక దాడులతో పౌరుల ప్రాణాలకు నష్టం అధికంగా సంభవిస్తుందనే వార్తలున్నప్పటికీ, సిరియాలోని రష్యన్ మిలిటరీ ఆపరేషన్లను పరిశీలించేందుకు అంతర్జాతీయ మీడియాను ఆహ్వానించింది రష్యా.ఆ సందర్శనలో ఒక అధికారి నాతో(స్టీవ్ రోసెన్‌బర్గ్) మాట్లాడుతూ 'రష్యా సిరియాలో దీర్ఘకాలం ఉండబోతోంది' అని అన్నారు.' మేయ్‌మిమ్‌లోని ఎయిర్ బేస్, టార్టూస్‌లోని నావెల్ బేస్‌ను రష్యాకు 49 సంవత్సరాలకు లీజుగా ఇచ్చింది.దీంతో తూర్పు మధ్యధరాలో రష్యా ఒక బలమైన స్థానాన్ని సంపాదించుకున్నట్లైంది. ఆఫ్రికాలో, బయట మిలిటరీ సామగ్రి సరఫరాకు ఈ బేస్‌లు కీలకంగా మారాయి.ఇప్పుడు రష్యా ముందున్న కీలకమైన ప్రశ్న: సిరియాలోని రష్యన్ బేస్‌ల పరిస్థితేంటి?.మాస్కోకు అసద్ రాక ప్రకటనలోనే రష్యా అధికారులు 'సిరియన్ సాయుధ ప్రతిపక్ష' ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.సిరియాలోని రష్యన్ మిలిటరీ బేస్‌ల భద్రతకు, దౌత్య కార్యకలాపాలకు అక్కడి ప్రతిపక్ష నాయకులు హామీ ఇచ్చారని రష్యా ప్రభుత్వ టీవీ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.సిరియాలో ఉన్న రష్యన్ బేస్‌లను అప్రమత్తం చేశామని, ఇప్పటివరకైతే వాటికి తక్షణ ముప్పు లేదని రష్యా విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

ఆయనతో క్రెమ్లిన్ ఎక్కువగా సఖ్యతతో ఉంది. ఇప్పుడు అసద్ పతనం రష్యాకు ఎదురుదెబ్బే. ఈ విషయాన్ని ఏ రష్యన్ అధికారి దాచలేరు. అయినప్పటికీ కొందరు ఆ నెపాన్ని మిగతావారిపై నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.రెబెల్స్‌కు వ్యతిరేకంగా సిరియన్ సైన్యం పోరాడనందుకు రష్యా అధికారిక టీవీ ఛానల్ యాంకర్ తప్పు పట్టారు. సిరియాలో పరిస్థితి అక్కడి అధికారులకు ఆందోళనకరంగా మారిందని యాంకర్ ఎవ్‌జెనీ కిసెలెవ్ అన్నారు."కానీ అలెప్పోలో పరిస్థితి వేరుగా ఉంది. ఉదాహరణకి పోరాడకుండానే పదవులు వదులుకున్నారు. రెబల్స్ కంటే ప్రభుత్వ బలగాలు అనేక రెట్లు ఉన్నప్పటికీ, బలమైన ప్రాంతాలు ఒకదాని తర్వాత మరొకటి లొంగిపోయాయి. ఇది ఒక మిస్టరీ" అని చెప్పారు.'సిరియాలో పరిస్థితిపై మేం ఆందోళన వ్యక్తం చేస్తున్నాం కానీ, మాకు రష్యా భద్రతే ముఖ్యం. స్పెషల్ మిలిటరీ ఆపరేషన్ జోన్‌లో యుక్రెయిన్‌తో యుద్ధమే మా ప్రధాన లక్ష్యం. ఇక్కడ రష్యన్ ప్రజలకు ఒక స్పష్టమైన సందేశం ఉంది. తొమ్మిది సంవత్సరాల వరకు అసద్‌ను అధికారంలో ఉంచేందుకు కృషి చేసినా, అంతకన్నా ఆందోళన చెందాల్సి విషయాలు వేరే ఉన్నాయి' అని కిసెలెవ్ చెప్పారు.

## భారతీయుల వీసాలను రిజెక్ట్ చేస్తోన్న. రీజన్స్ ఇవే..



మీరు దుబాయ్ వెళ్లాలనుకుంటున్నారా? టూరిస్ట్ వీసా కోసం ట్రై చేస్తున్నారా? అయితే కాస్త ఆగండి. ఇక మీదట గతంలో మాదిరి అలా దుబాయ్ వెళ్లి ఇలా వచ్చేయడం కుదరదు. ఎందుకంటే వీసా నిబంధనలను కఠినతరం చేసింది % భారతీయుల వీసాలను భారీగా రిజెక్ట్ చేస్తోంది. ఇంతకీ వీసాల తిరస్కరణకు కారణమేంటి?%గతంలో భారతీయుల నుంచి వీసా అప్లికేషన్లు రాగానే ఆమోదం లభించేది. ఏవైనా పొరపాట్లు ఉంటే వందలో ఒక్క అప్లికేషన్ రిజెక్ట్ చేసేవారు అధికారులు. కానీ ఇప్పుడు వందమంది దరఖాస్తు చేసుకుంటే 10 అప్లికేషన్లను రిజెక్ట్ చేస్తున్నారు. అన్ని సవ్యంగా ఉన్నా వీసాలు ఆమోదించడం లేదు దుబాయ్ ఇమ్మిగ్రేషన్ అధికారులు. భారతీయుల వీసా తిరస్కరణ రేటు గతంతో పోలిస్తే ఆల్‌టైమ్ హై .. కి చేరిందని నివేదికలు చెబుతున్నాయి.వీసా నిబంధనలను కఠినతరం చేసింది వీసా దరఖాస్తులతో పాటు ఏ హోటల్‌లో బస చేస్తారో.. ఆ హోటల్ బుకింగ్ డాక్యుమెంట్స్ వాటి క్యూఆర్ కోడ్‌లు, విమాన రిటర్న్ టికెట్లు జత చేయాలని నిబంధనలు విధించింది. ఒకవేళ హోటల్ కాకుండా బంధువుల ఇంట్లో ఉండాలనుకునేవారు రిలేటివ్స్ నివాస ధృవీకరణ పత్రాలు సమర్పించాలి. హోస్ట్ రెంటల్ ఒప్పందం, ఎమిరేట్స్ ఐడీ, కాంటాక్ట్ వివరాలు తప్పనిసరి చేసింది గతంలో రెసిడెన్షియల్ ప్రూఫ్స్ అడిగేవారు కాదు. ఒకవేళ అడిగినా ఎయిర్ పోర్ట్ అధికారులు మాత్రమే అడిగేవారు. కానీ ఇప్పుడు ఈ పత్రాలు ముందుగా జత చేస్తేనే వీసాకు ఆమోదం లభిస్తుందితంలో మాదిరి 50 వేల రూపాయలతో దుబాయ్ వెళ్లి రెండు నెలలు ఉంటామంటే కుదరదు. మారిన నిబంధనల ప్రకారం రెండు నెలలు వీసా పొందాలనుకునేవారు వారి అకౌంట్‌లో 5 వేల దిర్హమ్‌లు అంటే మన కరెన్సీ ప్రకారం లక్షా 14 వేలు ఉండాలని నిబంధనలు పెట్టింది యూఏఈ ప్రభుత్వం.వీసా తిరస్కరణ వల్ల దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తుంది. వీసా రిజెక్ట్ అయితే అందుకోసం చెల్లించిన డబ్బు రిటర్న్ రాదు. విమాన టికెట్లు, హోటల్ బుకింగ్ కోసం చెల్లించిన డబ్బును కూడా నష్టపోవాల్సి వస్తుంది. ఈనెల 6 నుంచి జనవరి 12 వరకు దుబాయ్‌లో షాపింగ్ ఫెస్టివల్ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా దుబాయ్‌కి పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. దీంతో పర్యాటకుల సంఖ్యను తగ్గించేందుకే %ఖాూజు% వీసా నిబంధనలను కఠినతరం చేసిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## టారిఫ్స్ పెంచితే మీకే ఇబ్బంది చూసుకోండి..

కెనడా వస్తువులపై పన్నులు పెంచుతామని అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికపై కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తాజాగా స్పందించారు. అదనపు సుంకాలు విధించి కెనడాను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఫలితం అమెరికన్లపైనే పడుతుందని ఆయన హెచ్చరించారు. జీవన వ్యయం పెరిగిపోతుందని, ప్రజల నుంచి వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ కు ట్రూడో వార్నింగ్ ఇచ్చారు.అమెరికా ప్రభుత్వం నుంచి ఇలాంటి సవాళ్లను ఎనిమిదేళ్ల క్రితమే ఎదుర్కొన్నామని, ఇప్పుడు కూడా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కెనడా ఎగుమతి చేసే వస్తువులపై పన్నులు పెంచితే తాము కూడా ప్రతిచర్యకు దిగాల్సి వస్తుందని ట్రూడో పరోక్షంగా ట్రంప్ కు హెచ్చరికలు చేశారు. ఈమేరకు హాలీఫాక్స్ ఛాంబరాఫ్ కామర్స్ నిర్వహించిన కార్యక్రమంలో ట్రూడో ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికన్ల జీవితాలను మరింత సరళతరం చేస్తాననే హామీ వల్లే ట్రంప్ ఎన్నికల్లో గెలిచారని, కెనడా వస్తువులపై పన్నులు పెంచితే ట్రంప్ ఇచ్చిన హామీని నెరవేర్చడం అసాధ్యమని ట్రూడో చెప్పారు. పన్నులు పెంచితే ప్రతీ వస్తువు ధర పెరుగుతుందని, దీనివల్ల అమెరికన్లపై ప్రభావం పడుతుందని వివరించారు. అమెరికాకు ప్రధానంగా చమురు, విద్యుత్, సహజవాయువులను కెనడా ఎగుమతి చేస్తుందని, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులకు కూడా తామే దిక్కు అని చెప్పారు. అదనపు సుంకాల వల్ల ఆహారం, దుస్తులు, ఆటోమొబైల్, ఆల్కహాలు, ఇతర వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయని ట్రూడో వివరించారు.

## బషర్ అల్ అసద్: కంటి డాక్టర్ 'కఠిన పాలకుడు' ఎలా కాగలిగారు.. చివరకు దేశం నుంచి ఎందుకు పారిపోయారు

సిరియా అధ్యక్షుడు బషర్ అల్-అసద్ జీవితంలో ఎన్నో కీలక ఘట్టాలున్నాయి. అందులో అతి ముఖ్యమైనది కారు ప్రమాదంలో ఆయన పెద్దన్న మరణించడం.అసద్ తన తండ్రి నుండి అధికారాన్ని వారసత్వంగా పొందేందుకు మొదట్లో ఇష్టపడలేదు. 1994 ప్రారంభంలో డమాస్కస్ సమీపంలో కారు ప్రమాదంలో ఆయన అన్న బాసెల్ మరణించిన తరువాత ఆయన అధికారం చేపట్టే అంశంపై దృష్టిపెట్టారు.ఈ సంఘటన జరిగినప్పుడు, సొంతూరుకు వేల కిలోమీటర్ల దూరంలో లండన్‌లో ఆప్తాల్మాలజీ (కంటి వైద్య శాస్త్రం) చదువుకుంటున్నారు బషర్.తరువాత ఆయన వందల వేల మంది ప్రాణాలను బలిగొన్న, లక్షలమందిని నిర్వాసితులుగా మార్చిన రక్తపాత యుద్ధంతో దేశంలో అధికారాన్ని సుస్థిరం చేసుకున్నారు.వైద్యుడి నుంచి దేశాధ్యక్షుడు అయ్యే వరకు బషర్ అల్-అసద్ ప్రస్థానం ఎలా సాగింది.షర్ అల్-అసద్ 1965లో హాఫీజ్ అల్-అసద్, అనిసా మఖ్లౌఫ్ దంపతులకు జన్మించారు.

పశ్చిమాసియాలోని అనేక దేశాలలో ఆ రోజుల్లో అరబ్ జాతీయవాదం తీవ్ర స్థాయిలో ఉండేది. దాని ప్రభావం ఉన్న దేశాలలో సిరియా కూడా ఉంది.స్వల్ప కాలం పాటు(1958 నుంచి 1961 వరకు) ఏకంగా ఉన్న ఈజిప్ట్, సిరియాలు మళ్లీ విడిపోయిన తరువాత సిరియాలో బాత్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంది.అయితే, చాలా అరబ్ దేశాల మాదిరిగా సిరియా ప్రజాస్వామ్య దేశం కాదు బహుళ పార్టీలు ప్రాతినిధ్యం వహించే ఎన్నికలు లేవు.అసద్ కుటుంబం అలవైట్ కమ్యూనిటీకి చెందింది. సిరియాలోని అత్యంత వెనుకబడిన కమ్యూనిటీలలో అది ఒకటి.ఆర్థిక కష్టాల కారణంగా చాలామంది ఆ కమ్యూనిటీ ప్రజలు సిరియా సైన్యంలో చేరేవారు.అప్పట్లో బషర్ అల్-అసద్ తండ్రి హాఫీజ్ అల్-అసద్‌కు మిలటరీ అధికారిగా, బాత్ పార్టీకి గట్టి మద్దతుదారుగా పేరుండేది.1966లో ఆయన రక్షణ మంత్రి అయ్యారు. 1971లో అధ్యక్షుడయ్యారు.2000లో మరణించే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు.సిరియా స్వాతంత్ర్యానంతర చరిత్రలో ఈ సుదీర్ఘ కాలం చాలా కీలకమైంది. ఈ కాలంలో సిరియాలో అనేక మిలిటరీ తిరుగుబాట్లు జరిగాయి.ప్రతిపక్షాలను అణచివేస్తూ, ఎన్నికలను తిరస్కరిస్తూ ఉక్కు పిడికిలితో పాలన సాగించారు హాఫీజ్. విదేశాంగ విధానంలో యుక్తిగా వ్యవహరించారాయన. సోవియట్ యూనియన్‌తో స్నేహం చేశారు. 1991 గల్ఫ్ యుద్ధంలో అమెరికా నాయకత్వంలోని సంకీర్ణంతో చేతులు కలిపారు.యువకుడిగా ఉన్న రోజుల్లో రాజకీయాలకు, సైనిక వ్యవహారాలకు దూరంగా ఉండాలని బషర్ అల్ అసద్ అనుకునే వారు. వైద్య వృత్తిలో కొనసాగాలని భావించారు.

డమాస్కస్ యూనివర్సిటీ నుంచి పట్టభద్రుడయ్యాక, కంటి వైద్యశాస్త్రం(ఆప్తాల్మాలజీ) చదివేందుకు 1992లో యూకే వెళ్లి లండన్‌లోని వెస్టర్న్ ఐ హాస్పిటల్‌లో చేరారు.2018లో బీబీసీ రూపొందించిన 'ఏ డేంజరస్ డినాస్టీ: ది అసద్స్' అనే డాక్యుమెంటరీలో ఆయన లండన్‌లో జీవితాన్ని ఎలా ఆస్వాదించారో ఉంది.ఇంగ్లిష్ సింగర్ ఫిల్ కొలిన్స్ అంటే ఇష్టపడేవారు ఆయన. వెస్టర్న్ కల్చర్‌ను చాలావరకు అనుసరించేవారు అసద్.భార్య అస్మా అల్ అఖ్రాస్‌ను తొలిసారి లండన్‌లో కలిశారు బషర్. అప్పటికి అఖ్రాస్ లండన్‌లోని కింగ్స్ కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్ చదువుతున్నారు.

తరువాత ఎంబీఏ కోసం ఆమె హార్వర్డ్ యూనివర్సిటీలో చేరారు. కానీ, తర్వాత ఆమె జీవితం అనుకోని మలుపు తిరిగింది.హాఫీజ్ అల్-అసద్ వారసుడిగా బషర్ అన్న బాసెల్ అప్పట్లో బాగా ముందుండేవారు.యితే, 1994 జనవరిలో బాసెల్ మరణం బషర్ అల్ అసద్ జీవిత గమనాన్ని మార్చేసింది.అన్న మరణం తరువాత వెంటనే లండన్ నుంచి రావాలంటూ తల్లిదండ్రులు పిలిపించారు. అప్పటి నుంచే ఆయన సిరియాకు తదుపరి నాయకుడిగా రూపాంతరం చెందడం మొదలుపెట్టారు.

జూన్ 2000లో హాఫీజ్ అల్-అసద్ మరణించారు. 34 ఏళ్ల బషర్ వెంటనే అధ్యక్షుడిగా నియమితులయ్యారు. అప్పటికి అధ్యక్షుడు అయ్యేందుకు కనీస అర్హత వయసు 40 ఏళ్లుగా ఉండేది. కానీ, దాన్ని తగ్గిస్తూ సిరియా రాజ్యాంగానికి సవరణలు చేశారు.సిరియా రాజకీయాలలో గతంలో అంతగా వినిపించని మాటలతో ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.'పారదర్శకత, ప్రజాస్వామ్యం, అభివృద్ధి, ఆధునికీకరణ, జవాబుదారీతనం, సంస్థాగత ఆలోచన'ల గురించి ఆయన మాట్లాడారు.అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొన్ని నెలల తర్వాత అస్మా అల్-అఖ్రాస్‌ను వివాహం చేసుకున్నారు బషర్.వారికి హాఫీజ్, జీన్, కరీమ్ అనే ముగ్గురు పిల్లలున్నారు.ప్రారంభంలో, రాజకీయ సంస్కరణలు, మీడియా స్వేచ్ఛ గురించి బషర్ తరచూ మాట్లాడుతుండటంతో చాలామంది సిరియన్లలో ఆశలు రేకెత్తాయి. అతని నాయకత్వ శైలికి, అస్మా వెస్టర్న్ ఎడ్యుకేషన్ కూడా జతకావడంతో మార్పు రాబోతోందని అందరూ అనుకునేవారు.సిరియాలో భావప్రకటన స్వేచ్ఛ, పౌర చర్చలకు స్వల్పకాలంపాటు అవకాశం కలిగింది. అప్పట్లో దీన్ని "డమాస్కస్ స్ప్రింగ్" అనేవారు.అయితే 2001 నాటికి భద్రత దళాలు అణచివేతను తిరిగి ప్రారంభించాయి. తమకు వ్యతిరేకంగా గొంతెత్తినవారిని అరెస్ట్ చేసేవారు.ప్రైవేట్ రంగ వృద్ధిని ప్రోత్సహించే పరిమిత ఆర్థిక సంస్కరణలను బషర్ ప్రవేశపెట్టారు. బషర్ అధికారంలోకి వచ్చిన రోజుల నుంచి ఆయన దగ్గరి బంధువు రామి మఖ్‌లౌఫ్ ఆర్థిక శక్తిగా ఎదిగారు.ఒక విశాలమైన ఆర్థిక సామ్రాజ్యాన్ని ఆయన స్థాపించారు. ఇది అధికారం, సంపదల కలయిక అని విమర్శకులు అనేవారు.2003 ఇరాక్ యుద్ధంతో బషర్ అల్-అసద్‌కు.. పాశ్చాత్య దేశాలకు మధ్య దూరం పెరగడం ప్రారంభమైంది. ఇరాక్‌పై అమెరికా నేతృత్వంలోని దళాల దాడిని బషర్ వ్యతిరేకించారు.అమెరికా సైనిక చర్యల తదుపరి లక్ష్యం సిరియా కావచ్చని ఆయన భయపడినట్లు కొందరు చెబుతారు.ఇరాక్‌పై అమెరికా దాడులను వ్యతిరేకిస్తున్న తిరుగుబాటుదారులకు సిరియా సరిహద్దుల నుంచి ఆయుధాలు అక్రమంగా అందుతున్నా డమాస్కస్ కళ్లు మూసుకుందని అమెరికా ఆరోపించింది.వివిధ కారణాలు చూపి 2003 డిసెంబర్‌లో అమెరికా సిరియాపై ఆంక్షలు విధించింది. కేవలం ఇరాక్ వ్యవహారమే కాకుండా, లెబనాన్‌లో సిరియా ఉనికి కూడా దీనికి కొంతవరకు కారణం.సిరియా ప్రధాన ప్రత్యర్థులలో ఒకరైన లెబనాన్ మాజీ ప్రధాన మంత్రి రఫిక్ హరిరి 2005 ఫిబ్రవరిలో బేరూత్‌లో హత్యకు గురయ్యారు.ఇది సిరియా, దాని మిత్రదేశాల పనేనని అనుమానాలు వ్యక్తమయ్యాయి.డమాస్కస్‌పై అంతర్జాతీయ ఒత్తిడి ఒకవైపు కొనసాగుతుండగానే లెబనాన్‌లో పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. దాదాపు 30 సంవత్సరాల సైనిక ఉనికి తర్వాత లెబనాన్ నుంచి సిరియా వైదొలగాల్సి వచ్చింది.అయితే, అసద్‌గానీ.. లెబనాన్‌లో ఆయనకు సన్నిహిత సంస్థ హిజ్బుల్లా కానీ హరిరి హత్యను అంగీకరించలేదు. కానీ, ఈ నేరంలో ప్రమేయం ఉన్నట్లు స్పెషల్ ఇంటర్నేషనల్ ట్రైబ్యునల్ 2020లో హిజ్బుల్లా సభ్యుడు ఒకరిని దోషిగా తేల్చింది.

తన పాలన తొలి దశాబ్ద కాలంలో ఇరాన్‌తోపాటు ఖతార్, తుర్కియేలతో ఆయన తన సంబంధాలను పెంచుకున్నారు. తర్వాత అవి మారాయి.సౌదీ అరేబియాతో సంబంధాలు ఆటుపోట్లను ఎదుర్కొన్నాయి. బషర్ అధికారంలోకి వచ్చిన కొత్తల్లో సౌదీ అరేబియా ఆయనకు మద్దతుగా నిలిచింది.విదేశాంగ విధానంలో తన తండ్రి అడుగుజాడలను అనుసరించారు బషర్ అల్-అసద్. ప్రత్యక్ష సైనిక ఘర్షణలను తప్పించుకుంటూ జాగ్రత్తగా పాలనసాగించారు.ఒక దశాబ్దం అధికారంలో ఉన్న తర్వాత ఆయనలో నిరంకుశ విధానాలు మొదలయ్యాయి. ప్రత్యర్థులపై అణచివేత మొదలైంది.డిసెంబరు 2010లో అస్మా అల్-అఖ్రాస్ వోగ్ మేగజైన్‌కి ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. తమ ఇంట్లో కూడా ప్రజాస్వామ్యం ఉంటుందని ఆమె ఆ సందర్భంగా చెప్పారు.రిగ్గా అదే రోజు ట్యునీషియాలో ఓ కూరగాయల వ్యాపారి ఒక మహిళా పోలీసు తనను చెప్పుతో కొట్టిందన్న అవమానంతో నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

ఇది ట్యునీషియాలో ప్రజా విప్లవానికి దారితీసింది. దీని కారణంగా ఆ దేశ అధ్యక్షుడు జైన్ ఎల్ అబిదిన్ బెన్ అలీ పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది.ట్యునీషియా తిరుగుబాటు అరబ్ ప్రపంచమంతటికీ పాకింది. ఈజిప్ట్, లిబియా, యెమెన్, బహ్రెయిన్, సిరియా వరకు పాకింది.వోగ్ ఇంటర్వ్యూ 2011 మార్చిలో 'ఎ రోజ్ ఇన్ ది డెజర్ట్' శీర్షికతో పబ్లిష్ అయ్యింది. (తరువాత దీనిని వెనక్కి తీసుకున్నారు). సిరియాను 'బాంబింగ్‌లు, ఉద్రిక్తతలు, కిడ్నాప్‌లు లేని దేశం'గా ఆ మ్యాగజీన్ అభివర్ణించింది.ఆ తర్వాత కొద్ది నెలల్లోనే అక్కడి పరిస్థితులు ఉద్రిక్తంగా మారిపోయాయి.అదే సంవత్సరం మార్చి నెల రెండోవారం దాటేటప్పటికి సిరియాలో కూడా నిరసన ప్రదర్శనలు మొదలయ్యాయి.

అసద్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు వేసినందుకు దారా నగరంలో కొందరిని అరెస్టు చేశారు. దాని తర్వాత నిరసన ప్రదర్శనలు మొదలయ్యాయి.సిరియా ప్రజలను ఉద్దేశించి మాట్లాడేందుకు అసద్ రెండు వారాలు ఆగారు.సిరియాను లక్ష్యంగా చేసుకుని జరిగే 'కుట్ర'లను అడ్డుకుంటానని, పార్లమెంటులో అసద్ వ్యాఖ్యానించారు. అయితే, ప్రజల సమస్యలను తాను ఇంకా పూర్తిగా తీర్చలేకపోయానని ఆయన అంగీకరించారు.దారా నగరంలో నిరసనకారులపై భద్రత బలగాలు జరిపిన కాల్పులు ఆందోళనలకు మరింత ఆజ్యం పోశాయి.అసద్ రాజీనామా చేయాలంటూ పలు నగరాలలో ప్రజలు పిలుపునిచ్చారు. ఈ ఆందోళనకారులంతా 'బాహ్య శక్తులు నడిపిస్తున్న విధ్వంసకారులు, చొరబాటుదారులు' అని ఆరోపిస్తూ అధికార యంత్రాంగం వారిపై కఠినంగా వ్యవహరించింది.నెలరోజుల్లోనే దేశమంతటా ఆయుధాలు చేపట్టిన ప్రభుత్వ బలగాలు, ప్రతిపక్ష వర్గాల మధ్య సాయుధ ఘర్షణలు తీవ్రమయ్యాయి. సిరియాలో సంఘర్షణలు తీవ్ర రూపం దాల్చాయి. అంతర్జాతీయ జోక్యం కూడా ప్రవేశించడంతో ఇక్కడ క్షతగాత్రుల సంఖ్య వందల నుంచి వేలకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.రష్యా, ఇరాన్, దానికి మద్దతిచ్చే మరికొన్ని దేశాలు అసద్ దళాలకు సాయంగా వచ్చాయి.తుర్కియే, మరికొన్ని గల్ఫ్ దేశాలు ప్రతిపక్ష సాయుధ దళాలకు మద్దతుగా నిలిచాయి.అసద్ వ్యతిరేక ప్రదర్శనల్లో మొదట ప్రజాస్వామ్యం, అందరికీ స్వేచ్ఛ అనేవి ప్రధాన నినాదాలైనా, తర్వాత కమ్యూనిటీ వ్యవహారం ముందుకు వచ్చింది. దేశంలో సంపద అంతా ఒక వర్గానికే వెళుతోందన్న విమర్శలు వినిపించాయి. బషర్ తన కమ్యూనిటీ అలవైట్స్‌కు పూర్తి సహకారం అందిస్తున్నారని ఇస్లామిక్ సంస్థలు వాదించడం మొదలుపెట్టాయి. మరోవైపు ఇరాన్ నుంచి మద్దతు అందుకుంటున్న షియా వర్గానికి చెందిన హిజ్బుల్లాలాంటి సంస్థలు అసద్ ప్రభుత్వానికి సహకరించేందుకు సిరియాలోకి ప్రవేశించాయి.

ఈ గ్రూప్ కూడా సిరియాలో కొంత భాగాన్ని ఆక్రమించుకోవడానికి అంతర్యుద్ధాన్ని ఉపయోగించుకుంది. తూర్పు నగరమైన రక్కాను తమ రాజధానిగా ప్రకటించింది.2013 ఆగస్ట్‌లో డమాస్కస్ సమీపంలోని ప్రతిపక్షాల అధీనంలో ఉన్న తూర్పు ఘౌటాపై రసాయన దాడిలో వందల మంది చనిపోయారు.పాశ్చాత్య శక్తులు, సిరియన్ ప్రతిపక్ష వర్గాలు ఈ దాడికి అసద్ నిర్ణయాలే కారణమని నిందించాయి. డమాస్కస్ తన ప్రమేయాన్ని అంగీకరించకపోయినా, అంతర్జాతీయ ఒత్తిడి, బెదిరింపుల కారణంగా దాని రసాయన ఆయుధ నిల్వలను ధ్వంసం చేయడానికి అంగీకరించింది.

అయితే, అంతటితో సిరియా యుద్ధంలో దురాగతాలు ఆగిపోలేదు.2015 నాటికి, దేశంలోని చాలా ప్రాంతాలపై పట్టును కోల్పోయిన అసద్ ప్రభుత్వం పతనం అంచున కనిపించింది.కానీ, రష్యా సైనిక జోక్యంతో ఈ ఆటుపోట్లను అడ్డుకోగలిగింది.